ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

శనివారం 28, అక్టోబర్ 2023 16 పేజీలు





జిల్లా అంతా అప్పగిస్తే గుండు సున్నా చూపించాడు

ఓడిపోయి మూలన కూర్చుంటే మంత్రిని చేశాం

డబ్బు అహంకారంతో ఒకాయన అసెంబ్లీ గేటు తాకనివ్వమంటున్నారు

అరాచక శక్తులకు అవకాశమివ్వొద్దు

భక్త రామదాసుతో పాలేరు రూపు రేఖలే మారిపోయాయి

త్వరలో సీతారామ ప్రాజెక్ట్ పనులు కూడా పూర్తి

ఎకరం రూ. 3 లక్షలున్న ధర ఇప్పుడు రూ.40 లక్షలు పలుకుతుంది

కందాళను గెలిపించండి..

పాలేరు అభివృద్ధి నేను చూసుకుంటా

జీళ్ళచెరువు సభలో కేసీఆర్

స్నేహితుడివని చేరదీస్తే..

# నువ్వు చేసిందేంటి?

## తుమ్మలపై ముఖ్యమంత్రి కేసీఆర్ ఫైర్



ఖమ్మంలో పువ్వాడ అజయ్‌పై ఓడిపోయి మూలన కూర్చుంటే స్నేహితుడని తీసుకొచ్చి మంత్రిని చేయడం మోసం అవుతుందా అని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రశ్నించారు. సత్తుపల్లి నియోజకవర్గం రిజర్వేషన్‌లలో పోయిందని వాపోతే పాలేరు ఉప ఎన్నికలలో తుమ్మల నాగేశ్వరరావును నిలబెట్టి గెలిపించుకున్నామని అన్నారు. శుక్రవారం పాలేరు నియోజకవర్గ పరిధిలోని జీళ్ళచెరువులో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ తుమ్మల టార్గెట్‌గా ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇంట్లో కూర్చున్న వాడిని తీసుకొచ్చి ఎమ్మెల్సీ చేసి, మంత్రిని చేస్తే జిల్లాలో పార్టీకి ఆయన చేసిందేమిటని ఆయన ప్రశ్నించారు. జిల్లా మంత్రిగా గత ఎన్నికల్లో గుండు సున్నా మిగిల్చాడని అన్నారు. దీనిని బట్టి ఎవరికి ఎవరు అన్యాయం చేశారో ప్రజలే నిర్ణయించుకోవాలని కోరారు. జిల్లాలో ఒక్క బీఆర్ఎస్ ఎమ్మెల్యేను కూడా అసెంబ్లీ వాకిలిలో అడుగు పెట్టనివ్వమని మరో నాయకుడు మాట్లాడుతున్నాడని, డబ్బు అహంకారంతో ప్రజలను కొనుగోలు చేయవచ్చని వారు భావిస్తున్నారని అన్నారు. నాలుగు పైరవీలు, నాలుగు కాంట్రాక్టు పనులలో పోగేసుకున్న డబ్బులతో రాజకీయాలు చేయాలనుకుంటున్న ఆరాచక శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.

— ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :

2వ పేజీలో...



ముగ్గురు కాంగ్రెస్ అభ్యర్థుల

# ఖరారు

- మరో ఐదు స్థానాలపై కొనసాగుతున్న ఉత్కంఠ



2లో...





మూడు గంటలు బ్రతిమిలాడింది

# మరిచావా?

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ జెండా పట్టే కార్యకర్త లేని సమయంలో తన దగ్గరకు వచ్చి మూడు గంటల పాటు బ్రతిమిలాడి పార్టీలోకి ఆహ్వానించిన విషయం కేసీఆర్ మరిచిపోవడం విడ్డూరంగా ఉందని మాజీ మంత్రి తుమ్మల అన్నారు. పాలేరు సభలో తనను ఉద్దేశించి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి తుమ్మల ఓ ప్రకటన ద్వారా ఘాటుగా స్పందించారు. మీ ఆహ్వానం మేరకే 250 మంది సర్పంచ్‌లతో, వేలాది మంది కార్యకర్తలతో టీఆర్ఎస్‌లో చేరానని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. తాను టీఆర్ఎస్‌లో చేరక ముందు ఉమ్మడి జిల్లాలో

పాలేరులో నా ఓటమికి కారకులెవరో మీ అంతరాత్మకు తెలియదా?

నీ కొడుకే నన్ను ఓడించింది నిజం కాదా?

సీఎం కేసీఆర్ వ్యాఖ్యలపై మాజీ మంత్రి తుమ్మల ఫైర్



2వ పేజీలో...

# సీఎం సభకు వెళ్తూ ట్రాక్టర్ బోల్తా

-ప్రమాదంలో ఒకరి మృతి

-ఇద్దరి పరిస్థితి విషమం



2లో...



2లో...

## ఖమ్మంలో అంబటికి నిరసన సెగ

ఖమ్మం, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్‌శాఖ మంత్రి అంబటి రాంబాబుకు జిల్లాలో వరుస చేదు అనుభవాలు ఎదురయ్యాయి. గురువారం రాత్రి సత్తుపల్లి వద్ద ఆయన ప్రయాణిస్తున్న వాహనాన్ని లారీ ఢీకొనగా సురక్షితంగా బయటపడ్డారు. అనంతరం ఖమ్మం చేరుకొని స్థానికంగా ఓ హోటల్‌లో బస చేశారు. విషయం తెలుసుకున్న

# స్నేహితుడివని చేరదీస్తే నువ్వు చేసిందేంటి?

(మొదటి పేజీ తరువాయి..)

రాంరెడ్డి వెంకటరెడ్డి మరణంతో పాలేరులో ఏకగ్రీవంగా ఆయన భార్యకు టికెట్ ఇద్దామని అనుకున్నామని, అయితే మంత్రిగా ఉన్న తుమ్మల తన నియోజకవర్గం సత్తుపల్లి రిజర్వుడ్ అయినందువల్ల పాలేరులో పోటీ చేసే అవకాశం ఇవ్వమని అంటే ఉప ఎన్నికల్లో పోటీ పెట్టి అందరం కలిసి 40 వేలకు పైగా భారీ మెజార్టీతో గెలిపించామని గుర్తు చేశారు. మంత్రిగా ఆయనకు జిల్లా మొత్తం అప్పగించాం. 2018లో వచ్చిన రిజల్ట్ గుండు సున్నా.. ఎవరికి ఎవరు అన్యాయం చేశారో ప్రజలు గమనిస్తున్నారని కేసీఆర్ అన్నారు. ఉపేందర్‌రెడ్డిని గెలిపిస్తే ఖమ్మంను అనుకుని ఉన్న పాలేరును ఖమ్మంకు దీటుగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఉపేందర్‌రెడ్డి అడిగిన విధంగా నియోజకవర్గానికి మొత్తంగా దళితబంధు అమలు చేసే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఒకప్పుడు కరువుకు నిలయమైన పాలేరు నియోజకవర్గంలో భక్తరామదాసు ప్రాజెక్టు ద్వారా సాగు, తాగునీరు అందించిన ఘనత బీఆర్ఎస్‌దే అన్నారు. భక్త రామదాసు ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం సందర్భంగా నాడు డీజీపీగా ఉన్న మహేందర్‌రెడ్డి సైతం తాను వస్తానని అడిగారని ఎందుకు అని అడిగితే కరువు ప్రాంతమైన మా ప్రాంతానికి నీళ్లు రావడం చూడాలని ఉందని అన్నారని గుర్తు చేశారు. నాడు కరువు కోరల్లో విలవిలాడిన పాలేరు నియోజకవర్గం నేడు భక్త రామదాసు ప్రాజెక్టుతో పొలాలన్నీ కళకళలాడుతుండడం స్వయం పాలనలో మనం సాధించుకున్న ఘనతగా ఆయన వర్ణించారు. రానున్న రోజుల్లో సీతారామ ప్రాజెక్టును కూడా పూర్తి చేసి భక్త రామదాసుకు అనుసంధానం చేయనున్నట్లు ప్రకటించారు. గతంలో పాలేరు ప్రాంతంలో మూడు నుండి ఐదు లక్షల వరకు పలికిన ఎకరం భూమి నేడు 40 నుండి 50లక్షల వరకు ధర పలుకుతుండడం పాలేరులో వచ్చిన మార్పుకు నిదర్శనమన్నారు. రానున్న ఎన్నికల్లో మాయమాటలు నమ్మక పని చేసిన ప్రభుత్వాన్ని, శాసన సభ్యుడిని దీవించాలని ఆయన ప్రజలను కోరారు.

ఇక్కడ లంబాడీలు అధికంగా ఉన్నారని వారికి తండాలను పంచాయతీలుగా చేయడంతో పాలేరులో 40 పంచాయతీలు కొత్తగా ఏర్పడి గిరిజన బిడ్డలు ఏలుకుంటున్నారని గుర్తు చేశారు.

డబ్బు మదంతో ఒకాయన ఖమ్మం జిల్లా నుంచి ఒక్కరిని కూడా అసెంబ్లీ గేటు తాకనివ్వనని అంటున్నారని, కాంట్రాక్టుల ద్వారా



వచ్చిన డబ్బులతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, ఇటువంటి అరాచక శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ వస్తే మళ్లీ కరెంటు కోతలు, వలసల బతుకులే మిగులుతాయని అన్నారు. కొత్తగా రైతుబంధుకు కూడా ఎసరు పెడతామని కాంగ్రెస్ నేతలే అంటున్నారని రైతాంగ సోదరులు ఆలోచించాలని కోరారు. తాము ఓట్ల కోసం తప్పుడు హామీలు ఇవ్వబోమని సాధ్యాసాధ్యాలపై ఆలోచించి అమలు చేసేలా రూపొందించామని తెలిపారు. 24 ఏళ్ల నాడు తెలంగాణ కోసం బయలుదేరితే పిరికెడు మంది తప్ప వెంట లేరని ఒక్కడినే చేకోరా పక్షిలా తిరిగానని నేడు తెలంగాణ మాట ఉచ్చరించడానికి ఇష్టపడనివాళ్లు ఈ బక్క పలచటివాడు ఏమి తెలంగాణ తెస్తాడని అవహేళన చేశారని అన్నారు. చావు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ తెచ్చానని గుర్తు చేశారు. ఇదే ఖమ్మం జైలుకు తరలించిన విషయం గుర్తు చేశారు. 14సంవత్సరాల పోరాటం తర్వాత తెలంగాణ ఉప్పెనై కదిలితే భారత రాజకీయ వ్యవస్థ తలవంచి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పాటులో కాంగ్రెస్ పార్టీ దోకా చేసే సమయంలో కేసీఆర్ శవ యాత్రనా.. తెలంగాన జైత్ర యాత్రనా.. ఏదో ఒకటి తేలాలని ఆమరణ దీక్షకు కూర్చుంటే అప్పుడు ఢిల్లీ దిగి వచ్చిందని



అన్నారు. తెలంగాణ తెచ్చుకున్న ఫలితమే సర్వజనుల సంక్షేమం కోరి ఇన్ని పథకాలు ఏర్పాటు చేసుకోగలిగామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెరిగిన ప్రతీ రూపాయి ఆదాయాన్ని ప్రజలకే పంచుతున్నామని అందులో భాగంగానే రానున్న రోజుల్లో రైతు బంధు ఎకరాకు రూ.16వేలు, పెన్షన్‌లు రూ.5వేల వరకు పెంచబోతున్నట్లు ప్రకటించారు. నిరుపేదలపై భారంగా ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను కూడా ప్రభుత్వమే కొంత భరించి రూ.400 కే సిలిండర్ ఇచ్చేలా మ్యానిఫెస్టోలో పెట్టామని అన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని ప్రతీ రైతుకు రైతు బీమా పథకం అమలు చేయబోతున్నట్లు ప్రకటించారు. ఈ సభలో ఈ కార్యక్రమంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, బీఆర్ఎస్ లోక్‌సభ పక్షనేత నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, వైరా బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మనిషి ఉపేందర్‌రెడ్డి

ఉపేందర్‌రెడ్డి సభలో మాట్లాడుతున్న తీరు ఇంటి మనిషిలాగా ఉందని సీఎం కేసీఆర్ కితాబిచ్చారు. తన ఫోన్ నెంబర్ అందరి దగ్గర ఉందా? అని అడగడం ద్వారా నిజంగా ప్రజల మనిషి అనిపించుకున్నారని అభినందించారు. ఆయన కోరిక మేరకు దళితబంధు అమలు చేసుకుందామని అన్నారు.

## పాలేరే నా ప్రపంచం : ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి

ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గమే తన ప్రపంచమని అన్నారు. తాను పుట్టిన గడ్డను ఏనాడూ విడువబోనని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో చేపట్టాల్సిన పనుల జాబితాను ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి సీఎం దృష్టికి తీసుకెళ్లారు. పాలేరును రెవెన్యూ డివిజన్ చేయాలని, మరో రెండు మండలాలను ఏర్పాటు చేయాలని సిఎంను కోరారు. పాలేరు నియోజకవర్గం మొత్తంగా దళితబంధు పథకాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఒక్క ఫోన్ కాల్ చేస్తే చాలు మీకు అందుబాటులో ఉంటా.. నా నెంబర్ మీ దగ్గర ఉందా..? లేదా..? అని ప్రజలను అడిగితెలుసుకున్నారు.

# సీఎం సభకు వెళ్తూ ట్రాక్టర్ బోల్తా

ప్రభాతవార్త, ఖమ్మం

శుక్రవారం బీఆర్ఎస్ చేపట్టిన ప్రజా ఆశీర్వాద సభకు హాజరవుతూ ఓ ట్రాక్టర్ బోల్తాపడిన సంఘటన విషాదాన్ని నింపింది. ఈ ఘటనలో ఓ మహిళ మృతిచెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. కూసుమంచి మండల పరిధిలోని గైగోళ్ళపల్లి గ్రామానికి చెందిన 26 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు ముఖ్యమంత్రి సభకు ట్రాక్టర్లలో బయలుదేరగా నానుతండా సమీపంలోకి రాగానే ట్రాక్టర్ ప్రమాదవశాత్తు బోల్తాపడింది. ఈ ఘటనలో అల్లి సూరమ్మ అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. కాగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రమాద వార్త తెలియగానే ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతురాలి భౌతికకాయాన్ని సందర్శించి ఆమె కుటుంబ సభ్యులకు తక్షనమే ఆసుపత్రి వద్ద పది లక్షల రూపాయలు అందజేసి తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు. తన



గెలుపు కోసం జరిగే సభకు వస్తున్న కార్యకర్తలు ప్రమాదానికి గురి కావడం తనకు ఎంతో బాధ కలిగిందని ఉపేందర్‌రెడ్డి అన్నారు. మృతురాలి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయన ప్రకటించారు. కూసుమంచి ఎస్ఐ రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మూడు గంటలు బ్రతిమిలాడింది మరిచావా?

(మొదటి పేజీ తరువాయి..)

ఒక్క కొత్తగూడెంలో మాత్రమే గెలిచిన విషయాన్ని గుర్తు చేశారు. తన మిత్రుడైన పువ్వాడ అజయ్‌కుమార్‌ను మంత్రిని చేయాలన్న దురుద్దేశ్యంతో నీ కొడుకు కేటీఆరే నన్ను ఓడించింది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. నీ కొడుకే నా ప్రత్యర్థికి డబ్బులిచ్చిన విషయం తెలిసి కూడా మీరు ఏమీ చేయలేక అచేతనంగా ఉండిపోయిన విషయం మీ అంతరాతనమకు తెలియదా అని ప్రశ్నించారు. 40 సంవత్సరాల మన ఇద్దరి స్నేహంలో నీవేంటో నా నిబద్దత ఏంటో తెలిసి కూడా నిండు సభలో పచ్చి అబద్దాలు మాట్లాడటాన్ని మీ విజ్ఞతకే వదిలేస్తున్నానంటూ హితవు పలికారు. ఎవరి నిబద్దత ఏమిటో ఖమ్మం జిల్లా ప్రజలకు తెలుసని కొత్తగా మీరొచ్చి సర్టిఫికెట్ ఇవ్వాల్సిన అవసరం లేదని అన్నారు.

## ముగ్గురు కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు

ఖమ్మం, ప్రభాతవార్త

కాంగ్రెస్ అధిష్టానం శుక్రవారం రాత్రి ప్రకటించిన అసెంబ్లీ అభ్యర్థుల జాబితాలో ముగ్గురు నేతలకు చోటు దక్కింది. ఖమ్మం నుండి తుమ్మల నాగేశ్వరరావు, పాలేరు నుండి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పినపాక నుండి పాయం వెంకటేశ్వర్లు అభ్యర్థిత్వాలను అధిష్టానం ఖరారు చేసింది. తొలి జాబితాలో మధిరలో భట్టి విక్రమార్క, భద్రాచలంలో పొదెం వీరయ్యలకు అవకాశం కల్పించిన అధిష్టానం రెండో జాబితాలో మరో ముగ్గురు పేర్లు ప్రకటించింది. కాగా మిగిలిన ఐదు స్థానాలపై కాంగ్రెస్ పార్టీలో ఇంకా ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది.

## ఖమ్మంలో అంబటికి నిరసన సెగ

(మొదటి పేజీ తరువాయి..)

టీడీపీ వర్గీయులు ఆయన బస చేసిన గ్రాండ్ గాయత్రి హోటల్ వద్ద శుక్రవారం ఉదయం హల్ చల్ చేశారు. ఓ వ్యక్తి చేతిలో పెద్ద కర్రతో అంబటిపై దాడికి కూడా ప్రయత్నించబోయాడు. అంబటి రాంబాబు వ్యక్తిగత రక్షకులు, స్థానిక పోలీసులు ఆందోళనకారులను అదుపు చేసి మంత్రిని సురక్షితంగా పంపించివేశారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## అనుమతి పత్రాలు లేని రక్తపరీక్షా కేంద్రం మూసివేత

### -లక్ష్మీనగరం, ములకపాడులో ఆర్ఎంపీ క్లీనిక్‌లను తనిఖీ చేసిన వైద్యఆరోగ్య సిబ్బంది

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా రక్తపరీక్షా కేంద్రాన్ని నడుపుతున్న ఒక కేంద్రాన్ని దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి శుక్రవారం కేంద్రాన్ని మూసివేయాలని ఆదేశించారు. గతంలో ఆ ల్యాబ్‌ను తనిఖీ చేసిన జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులు అనుమతులు తెచ్చుకోవాలంటూ వారం రోజులు గడువు ఇచ్చారు. ఇదిలా ఉండగా శుక్రవారం తనిఖీలు చేసిన దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి అనుమతి పత్రాలు చూపించాలని ల్యాబ్ నిర్వహకులను కోరగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ల్యాబ్‌ను మూసివేయాలని లేనిపక్షంలో ల్యాబ్‌ను సీజ్ చేస్తామని హెచ్చరించారు. అనంతరం లక్ష్మీనగరం గ్రామంలోని ఆర్ఎంపీ వైద్యుడు సైదులు,ములకపాడు గ్రామంలో ఆర్ఎంపీ వైద్యుడు నరేందర్ క్లినిక్‌ను తనిఖీ చేశారు. వారి వద్ద యాంటి బయోటిక్ ఇంజెక్షన్, సెలెన్ బాటిల్స్‌లను గుర్తించి వాటిని సీజ్ చేశారు. పరిమితికి మించి వైద్యం చేయరాదని ఆర్ఎంపీ వైద్యులను హెచ్చరించారు. ఈ తనిఖీల్లో హెల్త్ సూపర్‌వైజర్ సాగర్, హెల్త్ అసిస్టెంట్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో హరిప్రియ ఎన్నికల ప్రచారం

**కామేపల్లి, అక్టోబర్ 27 (ప్రభాతవార్త):** కామేపల్లి మండల పరిధిలోని మద్దులపల్లి, లాల్యా తండా, జగన్నాథ్ తండా, బాసిత్‌నగర్, సాతానిగూడెం గ్రామ పంచాయతీలలో ఇల్లందు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ శుక్రవారం ఇంటింటా ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మద్దులపల్లి గంగాభవాని, పెద్దమ్మ తల్లి ఆలయాలను దర్శించి ప్రచారాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యేకు గ్రామ గ్రామాన ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు బ్రహ్మరథం పట్టారు. కోలాటం వేస్తూ శాలువాలతో సత్కరిస్తూ పూలతో ఘనంగా



స్వాగతం పలికారు. గ్రామాల్లో ఎన్నికల సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, ఇంకా ఏ పథకాలు చూసినా రేపు ఆ పథకాలన్నీ కూడా కొనసాగిచేటటువంటి సత్తా ఉన్న నాయకుడు కేసీఆర్ అన్నారు. మాయ మాటలు చెబుతూ ఎంతోమంది ఊర్లోకి వస్తున్నారు కర్ణాటకలో మేము గెలిచినము... అనేసి తెలంగాణలో కూడా మేమే గెలుస్తామనేసి అంటున్నారు, కానీ కర్ణాటక రైతులు మొత్తు కుంటున్నారు మాకు మాయమాటలు చెప్పి మా ఓటు వేయించుకొని ఈ రోజు కరెంట్ ఇస్తామన్న వాళ్లు కరెంటు ఇవ్వకుండా మమ్మల్ని అన్యాయం చేశారనీ మా మంటలు ఎండిపోతున్నాయనేసి మనం పేపర్లలో కర్ణాటక రైతులందరూ కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురు తిరిగేటటువంటి



పరిస్థితి ఉందన్నారు. అక్కడ ఇచ్చినటువంటి హామీ లేవి కూడా ఈ రోజుకి కూడా నెరవేర్చలేదని.. మనకి ఇప్పటికే ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకం ద్వారా కేసీఆర్ ఏదో ఇక రూపంలో మన కుటుంబాల్ని ఆదుకుంటున్నారు. ఎకరానికి రైతుబంధు 10 వేల రూపాయలు ఇస్తే మరలా ప్రభుత్వం వచ్చిన తర్వాత మరి 16 వేల వరకు తీసుకెళ్లానేనేసి హామీ ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా రైతు బీమా అంటే మనందరికీ తెలుసు ఏదైనా కుటుంబానికి జరగరానిది జరిగితే ఆదుకోవడానికి ఏవో వచ్చి రాసుకున్న తరువాత ఆరు లేదా పది రోజుల్లోనే వాళ్ళు ఎకౌంట్లో 5 లక్షల రూపాయలు మనం చూస్తున్నాము. అటువంటి భీమాని ఒక రైతుల కేనా మరి మా కుటుంబాలకు రావా అనేసి అడిగారు. ముఖ్యమంత్రి తెల్ల రేషన్ కార్డు ఉన్నటువంటి ప్రతి ఒక్కరి ఇంట్లో బీమా చేయాలి తెల్ల రేషన్ కార్డు ఉన్నటువంటి ఏ ఒక్క ఇంట్లో ఏ ఇబ్బంది జరిగినా కూడా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలి అనేసి తెలంగాణ రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు 5 లక్షల రూపాయలు బీమా వచ్చే విధంగా మన అందరి పేరుతో బీమా కడుతుంది ప్రభుత్వము తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి ఇప్పటివరకు దొడ్డు బియ్యం ఇస్తుంది.. మరలా ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తిగా సన్న బియ్యం ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది... అంతేకాకుండా మహిళలు ఒక గ్యాస్ సిలిండర్ కొనాలంటే 1100 నుంచి 1200 రూపాయలు ఖర్చు అవుతుంది అలా కాకుండా 400 రూపాయలకే సిలిండర్ ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది.. కామేపల్లి మండలంలో దాదాపు 20 కోట్లతో సిసి రోడ్లు నిర్మించికున్నాము.. అలాగే మంత్రి అజయ్ కుమార్ తో ఒకేసారి అన్ని గ్రామాలకు 40 కోట్ల రూపాయలతో ఒకేసారి అన్ని గ్రామాలకు సంబంధించినటువంటి బీటీ రోడ్లకు ప్రారంభోత్సవాలు చేసుకున్నాము. కామేపల్లి



ప్రజలు సహకరించి గత ఎలక్షన్‌లగానే భారీ మెజార్టీ ఇచ్చి నన్ను గెలిపించవలసిందిగా మీ ఇంటి ఆడబిడ్డగా కోరుకుంటున్నాను అన్నారు. నవంబర్ 30న జరగబోయే ఎన్నికలలో ప్రతి ఒక్కరు కారు గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించమని కోరారు. ఈ ప్రచారంలో ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, ఎంపీపీ బానోత్ సునీత, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, మూడు కృష్ణ ప్రసాద్ నాయక్, కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, సామా మోహన్‌రెడ్డి, ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, వడియాల కృష్ణారెడ్డి, సూర్యం, బానోతు రాందాస్, గుగులోతు గబ్రు నాయక్, మంగు, భాస్కర్, వెంకన్న, కుమార్, భగవాన్, కాటాల మల్లయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో సామాజిక తనిఖీ

**కామేపల్లి, అక్టోబర్ 27 (ప్రభాతవార్త):** కామేపల్లి మండల పరిధిలోని పండితాపురం, కొమ్మినేపల్లి, సాతానిగూడెం కేంద్రాలలో సామాజిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. రెండు రోజుల పాటు పండితాపురం సెక్టార్ లోని సాతానిగూడెం, కొమ్మినేపల్లి, 2 పండితాపురం, 3 అంగన్వాడి కేంద్రాలను సామాజిక తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో గ్రామంలో ఉన్న గర్భిణీలు, బాలింతలు 0 నుండి 6 సంవత్సరాలలోపు పిల్లలు అందరూ రిజిస్టర్‌లో ఆన్లైన్లో నమోదు అయ్యారా నమోదైనా వాళ్ళందరూ అంగన్వాడీ కేంద్రానికి, ఆరోగ్య లక్ష్మి భోజనానికి హాజరవుతున్నారా, అందరికీ భోజనం అందుతుందా గుడ్లు పాలు అందుతున్నాయా నెలవారీ ఖర్చులు హాజరుకు సరిపోను ఉన్నాయా, ఈ విషయాలను 3 నెలల వివరాలు తనిఖీ చేయడం జరిగింది. కానీ గ్రామంలో ఉన్న గర్భిణీ బాలింతలు అంగన్వాడీ కేంద్రానికి భోజనంకు హాజరు కావడం లేదు. భోజనాల సంఖ్యల్లో తేడాలు, హాజరుకి భోజనానికి వేసిన సంఖ్యలో తేడాలు ఉన్నాయి. రిజిస్టర్లు ప్రతిరోజు అప్డేట్ అయి లేవు ఆన్లైన్ రిజిస్టర్ కూడా అప్డేట్‌గా లేవు. ఈ విషయాలపై అంగన్వాడీ టీచర్లందరికీ కూడా మెమో జారీచేసి లిఖితపూర్వకమైన సంజాయిషీని కోరడం



జరుగుతుంది. అంతేకాకుండా ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరుగుతుందని తెలిపారు. మండలంలో వారానికి ఒకసారి ఐదు అంగన్వాడి కేంద్రాలలో సామాజిక తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడి సెంటర్లో గత నెల వరకు వచ్చిన బియ్యం ఈ నెల వచ్చిన సన్న బియ్యం తల్లులకు చూపించటం జరిగింది. రోజు సెంటర్ కి వచ్చి భోజనము చేయాలని చెప్పటం జరిగింది. ఈ ఐదుగురు అంగన్వాడీ టీచర్లకు కూడా గ్రామంలో ఉన్న అందరిని సర్వే చేయాలని సర్వేలో ఉన్నటువంటి లబ్దిదారులందర్నీ అంగన్వాడీ కేంద్రంలో రిజిస్టర్ లో నమోదు చేయాలని, ఆన్లైన్ కూడా రిజిస్టర్ చేయాలని, అదేవిధంగా ఆరు సంవత్సరాల లోపు పిల్లలు అందరూ కూడా ప్రీస్కూల్ కార్యక్రమాలకు హాజరయ్యే విధంగా చూడాలని గర్భిణీ, బాలింతలందరూ కూడా ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రానికి వచ్చి భోజనం చేసేలా శ్రద్ధ



తీసుకోవాలని ఇప్పుడు సివిల్ సప్లై నుంచి వచ్చినటువంటి సన్న బియ్యం కూడా వారికి చూపించి హాజరు శాతం పెంచాలని టైం టేబుల్ ప్రకారం ప్రీస్కూల్ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఆహార పదార్థాల జమా ఖర్చులు ప్రతిరోజు తప్పులు లేకుండా ఆన్లైన్లో రిజిస్టర్ చేయాలని అంగన్వాడీ కేంద్రంలో ఉన్నటువంటి రిజిస్టర్లు ప్రతిరోజు సరిచూసుకోవాలని సూచించడం జరిగింది. అంగన్వాడి కేంద్ర నిర్వహణలో ఎటువంటి అలసత్వం చూపించకూడదని కూడా హెచ్చరించడం జరిగింది. రెండు రోజులపాటు తనిఖీ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని సిడిపిఓ నారపురాజు దయామణి శుక్రవారం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు రాజన్న ఆలయం మూసివేత

**వేములవాడ, ప్రభాతవార్త:** నేడు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని రాహు గ్రస్త చంద్ర గ్రహణం సందర్భంగా సాయంత్రం 4గంటల 15 నిమిషాల తరువాత మూసివేయనున్నారు. తిరిగి 29వ తేదీ ఆదివారం ఉదయం 6గంటలకు పుణ్య వచనం, ఆలయ సంప్రోక్షణ సుప్రభాతం, ఆలయ శుద్ధి, ప్రాతక్కాల పూజ తరువాత భక్తులకు స్వామివారి దర్శన ప్రవేశం కల్పిస్తారు. భక్తులు గమనించాలని ఆలయ అధికారులు కోరారు.

# నేరాలు-దారుణాలు

## తెలంగాణలో క్రీడలకు ఆదరణ



**వేములవాడ, ప్రభాతవార్త:** తెలంగాణలోనే క్రీడలకు ఆదరణ ఉందని, ప్రభుత్వం క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందిస్తుందని రాజన్న సిరిసిల్ల జిల్లా యువజన క్రీడల అధికారి రామదాస్ అన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. కరాటే ఈ రోజుల్లో బాలికలకు అత్యవసరమైందని, బాలికలు కరాటే నేర్చుకునేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో బాలికలకు మూడు నెలలు ఉచిత కరాటే క్లాసులను ప్రారంభించడం జరిగిందని అన్నారు. విద్యార్థినీలు ఆక్లాసులను సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు. విద్యార్థులు రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో మరింత రాణించి, ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకు రావాలని అన్నారు. ఈ పోటీల్లో వంద మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్, జిల్లా స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.మన్నన్, కోశాధికారి మంగళగిరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాచకొండ విజయ్, కూరగాయల శ్రీనివాస్, అవధూత రజనీ కాంత్, కుంగ్‌ఫూ గ్రాండ్ మాస్టర్ నేరెళ్ల శ్రీధర్, మాస్టర్లు లోలపు రాజు, గంగుల కావ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలు స్ఫూర్తివంతం



**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:** పోలీస్ అమరవీరుల సంస్కరణలో భాగంగా ఫ్లాగ్ డే సందర్భంగా అన్ని పోలీస్ స్టేషన్స్ పరిధిలో విద్యార్థిని, విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అదనపు ఎస్పి చంద్రయ్య అన్నారు. శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పి విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లో రిసెప్షన్ విధుల మరియు టెక్నాలజి అయిధల గురించి వివరించారు. వైర్లెస్ సెట్ వాటి వినియోగం పై విద్యార్థులకు వివరించారు. నిందుతుల అరెస్టు చేయడం కేసు పరిశోధన చేయడం తదితర అంశాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ ఉపేందర్, ఆర్ఎస్ఐ శ్రవణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:** వైద్య సిబ్బందితో ఉప కేంద్రాల వారిగా జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ఆమలు తీరు వాటి పురోగతిపై సమీక్ష నిర్వహించారు. యువిఎన్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు వ్యాధి నిరోధక టీకాలకు సంబంధించిన వివరాలను నమోదు చేయాలని



అబాకార్డ్స్‌లో రోజువారి టార్గెట్స్ పూర్తి చేసినట్లుగా సంబంధితా సూపర్‌వైజర్‌లుగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఎ.శ్రీనివాస్, డా.అంజిత్‌రెడ్డి, వైద్యాధికారి డా.హరీష్‌కుమార్, సిహెచ్ఒ విజయభాస్కర్, పి.ఉదయ్‌ప్రసాద్, రాజేందర్, పాల్గొన్నారు.




## కొమురం భీం స్ఫూర్తితో ఉద్యమించాలి

### -టీపీజీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య

*దుమ్ముగూడెం, (ప్రభాతవార్త :*



నిజాం సర్కార్‌ను గడగడలాడించిన కొమురం భీం స్ఫూర్తితో యువత ఉద్యమించాలని టీపీజీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య పిలుపునిచ్చారు. మండల పరిధిలోని మారాయిగూడెం గ్రామంలో కొమురం భీం 83వ వర్ధంతి సభను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ హక్కులు, చట్టాలను కాలరాస్తుందని, ఇటీవల తీసుకువచ్చిన అటవీ సంరక్షణ చట్టాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చిన్న వయస్సులోనే సామాజిక ఉద్యమం చేస్తూ ఆనాటి నిజాం సర్కార్‌ను గడగడలాడించిన యోధుడు కొమురం భీం అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో యువత సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి టీ.తిరుపతిరావు, కారం జోగయ్య, రాంబాబు, వెంకటేశ్వర్లు, ముత్తయ్య, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## దళితబంధు నిజమైన దళితులకు అందడం లేదు

### -దళితబంధు లబ్దిదారుల్లో ఎక్కువ శాతం క్రిష్టియన్‌లే

*దుమ్ముగూడెం, (ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం నిజమైన దళితులకు అందడం లేదని బీసీసీలుగా ఉన్న క్రిష్టియన్‌లే అధిక శాతం దళిత బంధు లబ్దిదారులుగా ఉన్నారని దళిత హిందూ మాలనాడు వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు జెట్టి వెంకటరాజు అన్నారు. శుక్రవారం సీతారాంపురం గ్రామంలో జరిగిన ఆ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఎంతో మేలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న దళితులకు అందాల్సిన పథకాలన్ని క్రిష్టియన్‌లకే వెళ్తున్నాయని ఆయన దుయ్యబట్టారు. నిజమైన దళితులకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి న్యాయం చేయలేదని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తాళ్ళ మంగయ్య, జీ.జయరాజు, భిక్షం, జెట్టి వెంకటేశ్వర్లు, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపు నిర్వాహకుల బైండోవర్

*బూర్గంపహాడ్ (ప్రభాతవార్త:*

తెలంగాణ ఎన్నికల కోడ్ నేపధ్యంలో నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ రహీమున్నీ సాబేగం అన్నారు. మండలంలని 32 మంది బెల్ట్ షాపులు నిర్వాహకులను తహసిల్దార్ రాజారావు ఎదుట హాజరు పరిచి, బైండోవర్ చేశారు. ఎక్సైజ్ ఎస్సై మురళి కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



## స్థానికుడినైన నన్ను ఆశీర్వదించండి

### -బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.తెల్లం

*దుమ్ముగూడెం, (ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలోని ఎం.కాశీనగరంలో శుక్రవారం జరిగిన బీఆర్ఎస్ నేతల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు పాల్గొని, మాట్లాడుతూ.. గ్రామస్తులు అందరిని స్థానిక అభ్యర్థిని మీరు అందరు తప్పకుండా నన్ను ఆశీర్వదించి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా స్థానికుల వద్ద నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలన్ని పరిష్కార దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ తెల్లం సీతమ్మ, మండల అధ్యక్షులు అన్నే సత్యనారాయణ మూర్తి, ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, ఉపాధ్యక్షులు తునికి కామేష్, ఎంపీటీసీలు సోడి తిరుపతిరావు, మడకం రామారావు తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై అవగహన సదస్సు

*చర్ల, (ప్రభాతవార్త :*



చర్ల మండలంలోని సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డిప్యూటీ డెమో ఎండి.ఫైజ్ మొయిద్దీన్ ఏఎన్ఎంలకు, ఎంఎల్‌హెచ్‌పిలకు లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై అవగహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలలో చట్ట విరుద్ధంగా గర్భస్రావాలు చేసిన వారికి కఠినమైన శిక్షలు ఉంటాయని, కావున గ్రామాలలో అటువంటి గర్భస్రావాలు జరగకుండా చూడాలని, లింగ నిష్పత్తిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని, అదేవిధంగా ఆడ పిల్లలను గర్భంలోనే చంపకుండా చూడాలని, వారి ఎదుగుదలకు మనము దోహదపడాలని, ఆడ పిల్లను రక్షించటం మన అందరి బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.మౌనిక, డిప్యూటీ డెమో నాగలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి, హెచ్ఈఓ బాబూరావు, హెల్త్ సూపర్వైజర్లు కనకదుర్గ అమ్మాజీ, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

## జెయంజే ఇండస్ట్రీస్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*రఘునాథపల్లి, అక్టోబరు 27 (ప్రభాతవార్త :*

జెఎంజె ఇండస్ట్రీస్ రైస్‌మిల్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఫాదర్ రెవ థామస్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని కంచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన జెఎంజె ఇండస్ట్రీస్ రైస్‌మిల్‌ను ఫాదర్ రెవ.తామస్ రెడ్డి గాదె చిన్నపురెడ్డి, ఏరువా అజిత్‌రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండల రైతుల అవసారలను దృష్టిలో ఉంచుకుని రైతులకు మేలు చేయాలనే సంకల్పంతో కంచనపల్లి గ్రామంలో ఇండస్ట్రీని నెలకొల్పడం జరిగిందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ యుగంధర్, ఎంపీపీ మేకల వరలక్ష్మీ నరేందర్, కంచనపల్లి, నిడిగొండ పాక్స్ చైర్మన్‌లు చీమలపాటి రవీందర్, గంగిడి నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ వై.కుమార్‌గౌడ్, సర్పంచ్ గవ్వని విజయ నాగేశ్వర్‌రావు, ఎంపీటీసీలు కామెడి రమ్య, పేర్ని ఉష, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు కోళ్లరవి తదితరులు పాల్గొన్నారు.

## నీళ్ల ట్యాంకర్‌ను ఢీకొన్న రాజధాని ఎక్స్‌ప్రెస్ బస్సు

### -పలువురికి తీవ్రగాయాలు

*జనగామ, అక్టోబరు 27 (ప్రభాతవార్త :*



జనగామ జిల్లాలో జరిగిన రోడ్డుప్రమాదంలో పలువురు తీవ్రంగా గాయపడిన సంఘటన శుక్రవారం సాయంత్రం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి వరంగల్ నుంచి హైదరాబాద్‌కు వెళ్లుతున్న రాజధాని ఎక్స్‌ప్రెస్ బస్సు యశ్వంతాపూర్ బైపాస్ వద్ద నీళ్ల ట్యాంకర్‌తో వెళ్లుతున్న ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. ఈసంఘటనలో బస్సుడ్రైవర్‌కు తీవ్రగాయాలు కాగా, బస్సులో ఉన్న పలువురు ప్రయాణీకులకు గాయాలు అయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.

## ప్రజాపాలనను గాలికి వదిలేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం

### - బీజేపీ అభ్యర్థి విజయరామారావు

*జఫర్‌గడ్, అక్టోబరు 27 (ప్రభాతవార్త :*



బీఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజాపాల నను గాలికి వదిలేసి దండుకుం టున్నారని నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయరామారావు అన్నారు. శుక్రవారం జఫర్‌గడ్ మండలకేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో శక్తికేంద్ర ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనను గాలికి వదిలేసి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని అవినీతి పాలన రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. పదిహేను ఏళ్లుగా మంత్రిగా అధికార బలంతో తనకు పోటీగా ఉన్న అందరిని అణచివేసే కక్షా సాధింపు చేసిన వ్యక్తి అని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేవలం అధికారం కోసం పార్టీలు మారే వ్యక్తి కడియం శ్రీహరి అని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మేము జై తెలంగాణ అని గర్జిస్తే ఎమ్మెల్యేగా ఉన్న కడియం శ్రీహరి ఉద్యమ కారులను అణచివేసే ప్రయత్నం చేశారన్నారు. ప్రజలు మోడీని నమ్ముతున్నారని కొద్దిగా కష్టపడితే మనం ఎమ్మెల్యేగా గెలుస్తాం అని ధీమా వ్యక్తంచేశారు. సమావేశంలో మండల అధ్యక్షులు తౌటి సురేష్, రాష్ట్ర సంస్కృతి శాఖ కో కన్వీనర్ మహ్మద్ వలీపాషా, మండల ప్రధాన కార్యదర్శులు కొరుకొప్పుల నగేష్, చల్ల వినయ్, ఇల్లందుల సారయ్య, మారెపల్లి రవి, లింగస్వామి, మదన్ మోహన్‌తోపాటు శక్తి కేంద్రం ఇన్‌చార్జిలు, బూత్ అధ్యక్షులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని గొర్రెలు మృతి

*దేవరుప్పుల, అక్టోబరు 27 (ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలం జనగామ–సూర్యాపేట జాతీయ రహదారి కామారెడ్డిగూడెం బస్టాండ్ ప్రాంగణం వద్ద టీఎస్ 07హెచ్ డబ్ల్యు 1113నంబరుగల కియా కారు అతివేగంతో ఢీకొనగా కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన తాటిపెల్లి యాదగిరికి చెందిన నాలుగు గొర్రెలు మృతిచెందాయి. ఈసంఘటనలో సుమారు యాభైవేల ఆస్తినష్టం జరిగినట్లు బాధితుడు యాదగిరి ఆవేదన వ్యక్తంచేశారు.

## నూతన దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేత

*తరిగొప్పుల, అక్టోబరు 27 (ప్రభాతవార్త :*

నూతనంగా నిర్మిస్తున్న కనకదుర్గ మాత ఆలయ నిర్మాణానికి మండలకేంద్రానికి చెందిన సాంబారి చంద్రకళ బలరాములు కుటుంబంచే వారి పూర్వీకులైన కీర్తిశేషులు సాంబారి వెంకటయ్య, రాధవ్వ జ్ఞాపకార్థం రూ.25,116 గ్రామసర్పంచ్ దామెర ప్రభుదాస్, ఉపసర్పంచ్ అంకం శ్రీనివాస్ సమక్షంలో విరాళంగా శుక్రవారం అందచేశారు. ఈసందర్భంగా గ్రామసర్పంచ్ మాట్లాడుతూ దుర్గా ఆలయ నిర్మాణానికి సహకరించిన బలరాములు కుటుంబానికి అమ్మవారి కృప ఎల్లవేళలా ఉండాలని కోరారు.

# బీజేపీ అధికారంలోకి వస్తే
# బిసినే ముఖ్యమంత్రి చేస్తాం

### -కుటుంబ పార్టీలను సాగనంపండి -తెలంగాణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం
### -అన్ని వర్గాల సంక్షేమమే ప్రధాని మోడీ లక్ష్యం-బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే దళితుడిని ముఖ్యమంత్రి చేస్తారా ..?
### -సూర్యాపేట బీజేపీ జనగర్జనలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా

ప్రభాతవార్త, సూర్యాపేట :

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలది కుటుంబ పాలన. ప్రజా సంక్షేమం పట్టదు .. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయరు .. రెండు పార్టీలు ఒకే తాను ముక్కలు. ఎన్నికల తరువాత కూడా కలిసే అవకాశం లేకపోలేదు. బీఆర్ఎస్ పాలనలో అవినీతి పెరిగి పోయింది. అనుకోని స్థాయికి అవినీతి పెరగడంతో అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్ పాలన పట్ల అసంతృప్తితో ఉన్నారు. కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చినప్పుడు అభివృద్ధిని మర్చిపోయింది. ముఖ్యమంత్రి కేసిఆర్ తన కుమారుడు కేటీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలని చూస్తున్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ తన కుమారుడు రాహూల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయాలని ప్రయత్నిస్తుంది. కుటుంబ పాలన కావాలా .? దేశ, రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఉపయోగపడే పార్టీని ఎన్నుకుంటారో ప్రజలే నిర్ణయించుకోవాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన జనగర్జన సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఉపన్యాసం ప్రారంభానికి ముందు పిల్లలమర్రి దేవస్థానంలోని పరమేశ్వరుడిని నమస్కరిస్తూ ఆశీర్వదించాలని వేడుకుని ఉపన్యాసం ప్రారంభించారు. బీజేపీ తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. మాట ఇస్తే తప్పేది లేదన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మాటలు నమ్మవద్దని అన్నారు. బీజేపీ అధికారంలోకి వేస్తే బీసీని ముఖ్యమంత్రి చేసి తీరుతామని సభా ముఖ్యంగా స్పష్టం చేశారు. బీసీలకు బీజేపీలో తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే బీజేపీ లక్ష్యమన్నారు. బీజేపీ పేదల పార్టీ అని, బీఆర్ఎస్ పేదల వ్యతిరేకి అని అన్నారు. దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయని పార్టీ బీఆర్ఎస్ అన్నారు. మూడెకరాల భూమి ఏమైందని ప్రశ్నించారు. దళితులకు రూ.50వేల కోట్లు కేటాయించి వారి సంక్షేమానికి కృషి చేస్తామని రూపొందించిన కార్యాచరణ ఎటుపోయిందని ముఖ్యమంత్రి కేసిఆర్‌ను ప్రశ్నించారు. బీసీల సంక్షేమానికి రూ.10వేల కోట్లు కేటాయిస్తున్నట్లు హామీ ఇచ్చి పూర్తి స్థాయిలో అమలు చేయలేదని అన్నారు. బీసీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టి కమీషన్‌లను కూడా ఏర్పాటు చేసిందన్నారు. ప్రజలంతా ఆశీర్వదించాలని, మద్దతు ఇవ్వాలని, బీజేపీ అభ్యర్థులను బలపరచాలని కోరారు. గిరిజన సంక్షేమానికి గిరిజన విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వానికి దక్కుతందుని, అదేవిధంగా పసుపు బోర్డును కూడా బీజేపీ ఏర్పాటు చేసిందన్నారు. తెలంగాణ అభివృద్ధికి లక్షలాది రూపాయలు కేటాయించింది కేంద్ర ప్రభుత్వమే అన్నారు. అయోధ్యలో రామమందిర నిర్మాణము పూర్తి కావస్తుందని, 550 సంవత్సరాల నుండి జరుగుతున్న పోరాటానికి ఫుల్‌స్టాప్ పెట్టి దేవాలయ నిర్మాణానికి కృషి చేసిన ఘనత బీజేపీదేనని అన్నారు. త్వరలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అయోధ్యలోని రామమందిరంలో పూజా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సూర్యాపేట ప్రజలంతా అయోధ్యకు రావాలని శ్రీరాముడి అనుగ్రహం పొందాలని అమిత్‌షా పిలుపునిచ్చారు. కిసాన్ సమ్మాన్ నిధి నుండి రైతులకు సంవత్సరానికి రూ.50వేలు అందించింది కేంద్ర ప్రభుత్వమేనని అన్నారు. ఇందుకు గాను రూ.9వేల కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. నాలుగు నెలలకు ఒకసారి రైతుల ఖాతాల్లో సదరు పైకం జమ అవుతుందని అన్నారు. జన్ జీవన్ మిషన్‌లో భాగంగా పరిశుభ్రమైన నీరు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పేద వాడికి 5 కేజీల బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సూర్యాపేట బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావును జిల్లాలోని బీజేపీ అభ్యర్థులందరిని ఎన్నికల్లో గెలిపించాలని అమిత్‌షా కోరారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ .. పోరాటాల గడ్డ సూర్యాపేట జిల్లా అని అన్నారు. రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని ఆయన గుర్తుచేశారు. తెలంగాణ విమోచన దినోత్సవాలను హైద్రాబాద్‌లో కేంద్ర మంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలో జరుపుకున్న విషయాన్ని గుర్తుచేశారు. జాతీయ రహదారుల నిర్మాణాలకు గాను రూ.1.2వేల కోట్లు మంజూరు చేసి 2,500ల కిలోమీటర్‌ల దూరం జాతీయ రహదారులను నిర్మించుకోగలిగామన్నారు. హైద్రాబాద్ నుండి విజయవాడకు 6వే లైన్ విస్తరణకు కృషి చేస్తానని అన్నారు. ఇండస్ట్రీరియల్ కారిడర్‌గా సూర్యాపేట జిల్లాను తీర్దిదిద్ది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఉచిత వైద్యం, వైద్య కల్పిస్తామని, పంటల భీమా పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తామని అవినీతిని నిర్మూలిస్తామని, ప్రజలకు అందుబాటులో ఉండే ముఖ్యమంత్రిని ఎంపిక చేస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు కవులపిల్లలు అని ఎద్దేవా చేశారు. రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకులు విద్యాసాగర్‌రెడ్డి, గట్టు శ్రీకాంత్‌రెడ్డి, బూర నర్సయ్యగౌడ్, బూర్సు రేలంగి రాజు, కడియం రామచంద్రయ్య, ప్రేమేందర్‌రెడ్డి, నివేదితరెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమిత్‌షాను నాయకులు సన్మానించారు. కళాకారులు పడిన పాటలు, సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.




## టాటా బిల్డింగ్ ఇండియా పోటీలో ఆదర్శ విద్యార్థుల ప్రతిభ



చింతకాని, అక్టోబర్ 27, ప్రభాతవార్త :

గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు దేశంలోనే అతి పెద్ద ప్రముఖ వ్యాపార సంస్థ అయినా టాటా ఇటీవల పాఠశాల స్థాయిలో విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. టాటా బిల్డింగ్ ఇండియా సంస్థ 2023-24 సంవత్సరానికి సంబంధించి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఇటీవల నిర్వహించారు. వ్యర్థాలను తగ్గించడానికి మరియు రీసైక్లింగ్‌ను ప్రోత్సహించడానికి మీరు అనుసరించగల 5 అలవాట్లు అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు ఈ పోటీలో నాగులవంచ శ్రీ ఆదర్శ హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. సీనియర్ విభాగంలో ప్రథమ స్థానం సాధించిన పండగ లోహిత్, ద్వితీయ స్థానం సాధించిన రౌతు మోనా వర్ష, తృతీయ స్థానం సాధించిన యరదేశి మానసకు బంగారు, వెండి, కంచు పతకాలతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. జూనియర్స్ విభాగంలో ప్రథమ స్థానం సాధించిన మంద నిరోషా, ద్వితీయ స్థానం సాధించిన పెంటి చంద్ర వరుణ్, తృతీయ స్థానం సాధించిన మంద విష్ణుకు పతకాలతో పాటు ప్రశంస పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బోడెపూడి కిరణ్, ప్రిన్సిపాల్ చావా అరుణ్ కుమార్, టాటా సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మ్యానిఫెస్టోని, ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి



చింతకాని, అక్టోబర్ 27, ప్రభాతవార్త :

బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోని, పార్టీ కార్యక్రమాలను సోషల్ మీడియా వారియర్స్ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళాలని బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మధిర నియోజకవర్గ కన్వీనర్ తాళ్ళూరి హరీష్‌బాబు శుక్రవారం పేర్కొన్నారు. చింతకాని మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు సోషల్ మీడియా విభాగం మండల అధ్యక్షులు అలవాల వెంకటనర్సయ్య అధ్యక్షతన జరిగిన మండల సోషల్ మీడియా విభాగం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.... నవంబర్ 30వ తేదీన జరగనున్న శాసనసభ ఎన్నికల పోలింగ్‌లో భారీ మెజార్టీతో విజయం సాధించి అసెంబ్లీలో అడుగు పెట్టేది లింగాల కమల్‌రాజు అన్నారు. 5ఏళ్ళుగా నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాలా అండగా నిలిచి గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేసి అభివృద్ధి పరుగులు పెట్టించిన లింగాల కమల్‌రాజు గుర్తుపై ఓటు వేసి ప్రజలందరూ మద్దతుగా నిలవాలని అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కేంద్రం అభివృద్ధిలో లింగాల కమల్‌రాజు తనదైన ముద్ర వేశారని గుర్తు చేశారు. అనంతరం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలకు, అభివృద్ధి పనులకు కారు గుర్తుపై ఓటు వేసి మద్దతుగా నిలవాలన్నారు. గ్రామ స్థాయిలో సోషల్ మీడియా వారియర్స్ కీలకపాత్ర పోషించి లింగాల కమల్‌రాజు గెలుపులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## 29న జరిగే ఇస్తేమాను జయప్రదం చేయండి



బోనకల్, అక్టోబర్ 27, ప్రభాతవార్త

ఈనెల 29న ఆదివారం మధిరలోని వ్యవసాయ మార్కెట్‌లో జరిగే ఇస్తేమాను జయప్రదం చేయాలని బోనకల్ మండల ముస్లిం కమిటీ అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా అన్నారు. శుక్రవారం స్థానిక మజీద్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం సెంట్రల్ కమిటి అధ్యక్షులు మౌలానా ముజహిద్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు ఇస్తేమా (బహిరంగ సభ) జరుగుతుందని తెలిపారు. ప్రసంగీకులుగా ముఫ్తి ఆదం ఖాస్మీ నాజీం, దారుల్ ఉలూం, అఫ్రోజ్ అహ్మద్ అత్తిలి హాజరు అవుతున్నారన్నారు. మండలనుంచి ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల కమిటీ కార్యదర్శులు దస్తగిరి, మౌలాలి, ఉపాధ్యక్షులు బాబు, కమిటీ బుజ్జి, సలీం, మజీద్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## గాయపడ్డ సిపిఎం కార్యకర్తలను పరామర్శించిన లింగాల కమల్‌రాజు

బోనకల్, అక్టోబర్ 27, ప్రభాతవార్త



వంండలంలోని గోవిందాపురం (ఎల్) గ్రామంలో గురువారం రాత్రి దుర్గామాత అమ్మవారి ఊరేగింపులో సిపిఎం, కాంగ్రెస్ పార్టీ కార్య కర్తల మధ్య తలెతిన గొడవ చివరకు ఇరువురు రాళ్లు విసురుకున్నారు. ఈ ఘర్షణలో సిపిఎం నాయ కు లు, ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య, కార్యకర్తలు తమ్మారపు కోటేశ్వరి, గుర్రం మధార్, వల్లకొండ దుర్గమ్మలకు తీవ్ర గాయాల పాలయ్యారు. మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వీరిని జడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజు పరామర్శించి వారి ఆర్యోగ పరిస్థితులను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్న యర్రబోయిన నాగేశ్వరరావును వారి కుటుంబీకులు ఖమ్మం ప్రయివేటు ఆస్పత్రికి తరలించి మెరుగైన వైద్యం చేయిస్తున్నారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గోవిందాపురంలో మరిన్ని అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎసిపి రెహమాన్, సిఐ వసంత్ కుమార్, ఎస్ఐ బి.సాయికుమార్ ఆధ్వర్యంలో పోలీసుల పహారా కాస్తున్నారు.




# రైతులకు పామాయిల్ సాగుపై అవగాహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**

*కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 27 - ప్రభాతవార్త:* సంప్రదాయ పంటల సాగును విడనాడి రైతులు పామాయిల్ సాగు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల ఉద్యాన, వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శునరకవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో పామాయిల్ లక్ష్యం మేర సాగు చేపట్టేందుకు ఉద్యాన, వ్యవసాయ, గోద్రేజ్, ఆయిల్‌ఫెడ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అక్టోబర్ మాసం వరకు 8400 మొక్కలు నాటాల్సి ఉండగా 7147 మొక్కలు నాటామని, మిగిలిన 1253 మొక్కలు ఈ నెలాఖరు వరకు నాటే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రైతులు ఆయిల్‌ఫామ్ పంట సాగు చేపట్టే విధంగా క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సన్నద్ధం చేయాలని అన్నారు. పామాయిల్ పంటసాగులో అంతరపంటల సాగు చేపట్టేందుకు అవకాశం ఉన్నందున పామాయిల్ సాగు చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. లక్ష్యసాధనలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని, రానున్న నెల రోజుల్లో ప్రగతి పరిశీలన తదుపరి బదిలీ ప్రక్రియ చేపడతామన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి అభిమన్యుడు, ఉద్యాన అధికారి జినుగు మరియన్న, వ్యవసాయ ఉద్యాన అధికారులు, ఆయిల్‌ఫెడ్, గోద్రేజ్ కంపెనీ అధికారులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షునిగా బిక్కుమళ్ల

*ములకలపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త :* ములకలపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ములకలపల్లి బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షునిగా బిక్కుమళ్ల సుధాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బిక్కుమళ్లకు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బిక్కుమళ్ల మాట్లాడుతూ గ్రామశాఖ అధ్యక్షునిగా తనను ఎన్నుకోవడంతో బాధ్యత మరింత పెరిగిందని, కార్యకర్తలకు అండగా ఉంటూ బీఆర్ఎస్ బలోపేతానికి కృషిచేస్తానన్నారు. తనను ఎన్నుకున్న వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. శెనగపాటి సీతారాములు, పుష్పాల చందర్‌రావు, కొండవీటి రాజారావు, బండి కొమరయ్య, గోలి రమణ, కిట్టు, కొట్టే శేషు, పుష్పాల సాయి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని ఉష చదువుకు ఆర్థికసాయం

*ములకలపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త :*



ములకలపల్లి మండలం అన్నారం గ్రామానికి చెందిన ఉష ఢిల్లీ పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీలో ఎంఏ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. అయితే సెమిస్టర్ ఫీజు, హాస్టల్ మెస్ బిల్లు చెల్లించే పరిస్థితి లేకపోవడంతో లయన్స్‌క్లబ్ ఆఫ్ పాల్వంచ గోల్డెన్ స్పాన్సర్స్‌ను ఆశ్రయించడంతో రూ. 5వేలు చదువు నిమిత్తం ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రాజమోహన్, టీచర్ కట్టా నవీన్, ఆరుద్ర సత్యనారాయణ, చాట్ల శ్రీనివాసరావు, పుట్టా నాగేశ్వరరావు, ఆరెం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ 2వ రాష్ట్ర మహాసభలు జయప్రదంచేయండి

*ములకలపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:* అఖిలభారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర రెండవ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి షేక్ నాగుల్‌మీరా, జిల్లా నాయకులు అనుముల సాయి శుక్రవారం పిలుపునిచ్చారు. ఈ మేరకు ములకలపల్లిలోని సీపీఐ కార్యాలయంలో వాల్‌పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడుతూ 29, 30 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర రెండవ మహాసభలకు యువకులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం ఏఐవైఎఫ్ నిరంతర పోరాటం చేస్తుందని, పాలకుల వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఈ సభలు చేపట్టడం జరిగిందని విద్యార్థులు, యువజనులు వేలాదిగా సభకు తరలివచ్చి పోరాటంలో పాలు పంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు నరాటి రమేష్, అఖిల్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.




## ఎన్నికల ప్రక్రియలో వ్యయానికి సంబంధించిన అన్ని అంశాలు రికార్డు చేయాలి

**- జిల్లా వ్యయ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు**

*కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 27 - ప్రభాతవార్త:*



ఎన్నికలు ప్రక్రియలో వ్యయానికి సంబంధించిన అన్ని అంశాలు రికార్డు చేయాలని వ్యయ నోడల్ అధికారి, సహకార అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో సహాయ వ్యయ పరిశీలన అధికారులు, అకౌంట్స్, వీడియో సర్వైలెన్స్, వీడియో వ్యూయింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయా నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు ద్వారా రాజకీయ పార్టీలు నిర్వహించే సభలు, సమావేశాలు, ర్యాలీల వివరాలు తీసుకొని, వీడియో రికార్డింగ్ చేయాలని చెప్పారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల సంఘం రూ. 40 లక్షలు వరకు సీలింగ్ విధించిందని, ప్రతీ పైసా లెక్కింపు జరగాలని, రూ. 10 వేలకు మించి చెల్లింపులు జరిగితే చెక్కు, ఆర్‌టీజీఎస్, ఆన్‌లైన్ ద్వారా బదిలీ చేయాలని అన్నారు. అభ్యర్థులు ఖర్చులకు సంబంధించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బ్యాంకు ఖాతానుంచి మాత్రమే చెల్లింపులు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలోవ్యయ నియంత్రణ కో ఆర్డినేటింగ్ అధికారి వెంకటేశ్వరరెడ్డి, మాస్టర్ ట్రైనీ నోడల్ అధికారి శ్రీనివాసరావు, ఎంసీఎంసీ నోడల్ అధికారి శ్రీనివాసరావు, సహాయ వ్యయ పరిశీలన అధికారులు, అకౌంట్స్ టీమ్, వీడియో సర్వైలెన్స్, వీడియో వ్యూయింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## యువకుడిపై దాడి - తీవ్రగాయాలు

*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 27 - ప్రభాతవార్త:*



మంలంలోని సుజికి షోరూమ్ సందులో ఒక యువకుడిపై దాడి చేసి గాయపర్చిన సంఘటనపై ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... లక్ష్మీదేవిపల్లి పంచాయతీలో నివాసముంటున్న ఒడ్డబోయిన శివకుమార్ బీరువాలు తయారుచేస్తారు. ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రాళ్లతో కొట్టారు. దీంతో తల, ఛాతి, మొఖం భాగాలలో తీవ్రంగా కొట్టారు. ఈ విషయం శివకుమార్ సోదరుడు యాకయ్యకు ఫోన్ సమాచారం అందించారు. గాయాలపాలైన శివకుమార్‌ను కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. శివకుమార్ ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయంపై శివకుమార్ అక్క ధనలక్ష్మి గురువారం లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## నవరాత్రులు ముగింపు సందర్భంగా అన్నదానం

*కొత్తగూడెం ప్రభాతవార్త*



శ్రీమాతా శక్తి పంచాయతన క్షేత్రంలో దసరా నవరాత్రులు ముగింపు సందర్భంగా శుక్రవారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కారక్రకమానికి ముఖ్య అతిథిగా డి. సత్యనారాయణ( ఈఅండ్ఎం) సతీసమేతంగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారి సహకారంతో నవరాత్రులు అత్యంత భక్తి శ్రద్ధలతో విజయవంతం చేయడం జరిగిందని నిర్వహణ కమిటీ వారు తెలిపారు. పూర్తి సహాయ సహకారాలు అందించిన వారికి కమిటీ వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంక శ్రీనివాస్, భోగ శ్రీనివాస్, మురళి, విజయభాస్కర్, వెంకటరమణ, తాటిపల్లి శంకర్‌బాబు, కొల్లా నర్సింహారావు, బిజెపినాయకులు పూర్ణచందర్‌రావు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలు అమలుచేస్తాం

*రఘునాథపల్లి, అక్టోబరు 27 ప్రభాతవార్త :* త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న తనను ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థి సింగపురం ఇందిర కోరారు. గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా గురువారం రఘునాథపల్లి మండలంలోని మండేలగూడెం, ఎర్రగడ్డతండా, రామరాయనిబంగ్లా, మేకలగట్టు, పెద్దబండతండా, ఆంధ్రతండా, పొట్టిగుబ్బడితండా, మంగళిబండతండా గ్రామాలలో సింగపురం ఇందిర ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని, అధికారంలోకి వస్తే తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ పాలన అంతా అవినీతి మయం అయ్యిపోయిందని, వారు చేపట్టిన ప్రాజెక్టులు, బ్రిడ్జిలు నాసిరకంగా నిర్మించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ఈసందర్భంగా పలు గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు నాయకులు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి పింగిలి వెంకట్‌రెడ్డి, ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మాసంపల్లి లింగాజీ, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు కోళ్లరవిగౌడ్, ఎంపీటీసీలు పేర్ని ఉషారవి, రచ్చ సోమనాథ్, బానోతు భిక్షపతినాయక్, అల్లిబిల్లి కృష్ణ, సర్పంచ్‌లు ముప్పిడి శ్రీధర్, తుమ్మ విజయ మేరి పెండ్లి లావణ్య, తోటకూరి రమేష్, నీలం యువరాజ్, ఆయా గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదేళ్లైనా ఎన్‌హెచ్ పనులు పూర్తి కాకపోవడానికి కారణం ఎవరు

**- మొర్రేడు రెండవ బ్రిడ్జికి మోక్షం ఎప్పుడు**

**- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్**



*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 27 - ప్రభాతవార్త:*

రాజకీయాలలో పాత తరం నాయకులు ఉండటం వల్లే మూసధోరణిలో కొత్తగూడెం అభివృద్ధి మూలనపడిందని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి అడ్వకేట్ యెర్రా కామేష్ ఆరోపించారు. మన కొత్తగూడెం - మన కామేష్ కార్యక్రమంలో భాగంగా ఆయన శుక్రవారం ఎంజీరోడ్ నుంచి ప్రచారాన్ని ప్రారంభించారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపు యజమానులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా నేషనల్ హైవే పనులుచేపడితే పట్టణానికి మాత్రం నేషనల్ హైవే మంజూరై పది సంవత్సరాలు అవుతున్న పనులు నత్తనడకన సాగుతున్నాయని ఆరోపించారు. ఇంకెన్నాళ్లకు నేషనల్ హైవే పనులు పూర్తవుతాయో నేషనల్ హైవే అథారిటీ అధికారుల వద్దకూడా సమాధానం లేదని అన్నారు. ఇక్కడ ఉన్న గత నాయకులకు ప్రస్తుత అధికార పార్టీ నాయకుల మధ్య నెలకొన్న పర్సెంటేజీల పంచాయతీల వల్లే పనులు ముందుకు సాగడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్‌రావు, సాయి, మాలోత్ వీరు నాయక్, నాగుల రవికుమార్, గుడివాడ రాజేందర్‌లు పాల్గొన్నారు.

## దళితుల హక్కులు, రాజ్యాంగ పరిరక్షణ కోసం కోటి సంతకాల సేకరణ

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 27 - ప్రభాతవార్త:*



డిసెంబర్ 4వ తేదీన దళితుల హక్కులు, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఐఏడబ్ల్యూయూ, బీకేఎంయూ, డీహెచ్‌పీఎస్, కేవీపీఎస్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. మచ్చ వెంకటేశ్వర్లు, బందెల నర్సయ్య, రేపాకుల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ... బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు, అత్యాచారాలు విపరీతంగా పెరిగాయని విమర్శించారు. మనువాదాన్ని పెంచడం కోసం ఆరెస్సెస్, బీజేపీ పనిచేస్తున్నాయన్నారు. రాజ్యాంగం కల్పించిన దళిత హక్కులు కాలరాస్తున్నారని విమర్శించారు. అనంతరం పలు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో సలిగంటి శ్రీనివాస్, అన్నవరపు కనకయ్య, కర్నె రత్నకుమారి, కొడిశాల రాములు, భూక్యా రమేష్, నాగేశ్వరరావు, చిరంజీవి, మామిడాల ధనలక్ష్మి, బరిగెల భూపేష్, మద్దెల విజయలక్ష్మి, బత్తుల వెంకటేశ్వర్లు, గడ్డం స్వామి, బాలకృష్ణ, సిద్దెల రాములు, రఘు పాల్గొన్నారు.

## హెడ్డాఫీస్‌లో సహపంక్తి భోజనాలు

*కొత్తగూడెం, అక్టోబర్ 27 - ప్రభాతవార్త:*

దసరా పండుగ, దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సింగరేణి ప్రధాన కార్యాలయంలో కొలువై ఉన్న దుర్గామాత గుడిలో శుక్రవారం సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. జీఎం పర్సనల్ బసవయ్య పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జీఎం సివిల్ సూర్యనారాయణ, జీఎం కవితా నాయుడు, జీఎం టెక్నికల్ సర్వీసెస్ రామచంద్రమూర్తి, అన్ని శాఖల మేనేజర్లు, ఏజీఎం కే.శ్రీనివాసరావు, అధికారులు, ఉద్యోగులు, ఆలయ కమిటీ సభ్యులు కోటి, మోహన్, సుధాకర్, సత్యనారాయణ, అరుణ కుమారి, శ్రీలత పాల్గొన్నారు.



## టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలిని కలిసిన రజాక్

*కొత్తగూడెం, అక్టోబర్ 27 - ప్రభాతవార్త:*



హైదరాబాద్‌లో టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను ఆమె నివాసంలో టీబీజీకేఎస్ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ మర్యాద పూర్వకంగా కలిశారు. సింగరేణిలో ఎప్పుడు లేని విధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అనేక హక్కులు సాధించి పెట్టడంలో తోడ్పాటు అందించిన కల్వకుంట్ల కవితకు కార్మికుల తరపున ధన్యవాదాలు తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం టీబీజీకేఎస్ నాయకులు కృషి చేయాలని కోరారు. సింగరేణి కార్మికులకు 32 శాతం లాభాల వాటా అందించిన ఘనత మన ప్రభుత్వానికే చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, 11మెన్ కమిటీ మెంబర్ ఏనుగు రవీందర్‌రెడ్డి, యువ నాయకులు సిద్దంశెట్టి సాజన్, అజీజ్ పాల్గొన్నారు.



## త్రివేణి విద్యార్థినికి నృత్యకల్కి విరుదు ప్రధానం

*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 27 - ప్రభాతవార్త:*

మండలంలోని త్రివేణి పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని డింప్‌సాయిశ్రీ కాకినాడ వేదికగా ఈ నెల 21న నిర్వహించిన రాగరాస తరంగిణి ఆధ్వర్యంలో జూనియర్ విభాగంలో కూచిపూడి నృత్య ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభ కనపర్చింది. ఈ సందర్భంగా నృత్యకల్కి బిరుదుతో పాటుగా ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా డైరెక్టర్లు వీరేంద్ర చౌదరి, గొల్లపుడి జగదీష్, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ సింగ్, వైవీ సురేష్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య పాల్గొన్నారు.




## అమ్మవారి మంటపంలో అన్నదానం

*పాల్వంచ, అక్టోబర్ 27 - ప్రభాతవార్త:*



గత తొమ్మిది రోజులుగా దుర్గా నవరాత్రి మహోత్సవములు అతి వైభవంగా శాస్త్రీరోడ్‌లోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నిర్మాణం చేసిన మంటపం వద్ద అమ్మవారి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వేల మంది భక్తులు తరలి వచ్చి అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఉత్సవ కమిటీ సభ్యులు కొంత మందికి మంటపం తరపున సన్మానం చేశారు. అందులో ఉత్సవ కమిటీ సభ్యుడు వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్‌కి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సంపత్ మంత్రి, దోమల ప్రవీణ్, కోండ్లె శ్రీనివాస్, రవీందర్, ఆరెంజ్ మెడికల్ శ్రీనివాస్, చావా సంతోష్ శ్రీనివాస్, శంకరమ్మ, శ్వేత, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన నోడల్ అధికారి

*మంచుపల్లి, అక్టోబర్ 27 - ప్రభాతవార్త:*



మండలంలోని 41 పోలింగ్ కేంద్రాలను, పోలింగ్ స్టేషన్ల నిర్వహణ సంబంధించిన నోడల్ అధికారి సత్యనారాయణ, పీఆర్ డీఈ కొత్తగూడెం ఆధ్వర్యంలో ఎంపీడీవో మందా మంగమ్మ, సెక్టార్ ఆఫీసర్లు వసంత, రాజేశ్వరి, శాంతాకుమారి, పంచాయతీ కార్యదర్శులు, బీఎల్‌వోలు సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపులు, విద్యుత్ సౌకర్యాలు, మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లు, మూత్రశాలలు మహిళలు, పురుషులకు వేరువేరుగా ఉన్న పరిస్థితిని పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు.

## ఘనంగా మాలమహానాడు ఆవిర్భావ దినోత్సవం

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 27 - ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ మాలమహానాడు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ పాల్గొని జెండా ఎగురవేశారు. జిల్లాలో ఉన్నటువంటి మాల సోదరులందరికీ మాలమహానాడు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కుల మూర్ఖత్వం కోసం కాకుండా కుల ప్రజాస్వామ్యం కోసం మాలమహానాడు పనిచేస్తుందని అన్నారు. బడికల పుష్పలత, లావణ్య, కల్పన, కొచ్చర్ల కమలారాణి, స్వర్ణలత, గుడివాడ రాము, కార్తీక్‌లు పాల్గొన్నారు.



# రక్షణతో కూడిన ఉత్పత్తికి పాటు పడదాం

**మణుగూరు ఏరియాలో పర్యటించిన రక్షణ తనిఖీ బృందం కన్వీనర్ జీఎం(ఎస్టేట్స్) యం.సురేష్**



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 27 :** పని ప్రదేశంలో రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి పాడదామని రక్షణ తనిఖీ బృందం కన్వీనర్ జీఎం(ఎస్టేట్స్) యం.సురేష్ అన్నారు. ఆయన తొలుత ఏరియా జీఎం రామచందర్‌తో కలిసి శుక్రవారం 54వ రక్షణ వారోత్సవాల్లో భాగంగా పీకేఓసీని సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ సంస్థలకు ధీటుగా సింగరేణి సంస్థలో ఉత్పత్తిన సాధించేందుకు రక్షణతో కూడిన ఉత్పత్తికి అందరూ పాటుపడాలన్నారు. ఇప్పటికే సింగరేణి ఆదిశగా అడుగులు పడుతున్నాయని అన్నారు. అనంతరం వృత్తి నైపుణ్య పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీవో లక్ష్మీపతిగౌడ్, రక్షణ తనిఖీ అధికారులు శ్యామ్ సుందర్, వేలాద్రి, సునీల్‌కుమార్, రాకేష్‌శర్మ, మునీశ్వర రాజ కుమార్, ఉదయ్‌బాను, ఏరియా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రామాలయ పునఃనిర్మాణ పూజా కార్యక్రమంలో పాల్గొన్న పువ్వాడ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 26వ డివిజన్ ప్రభాత్ టాకీస్ దగ్గరలోని రామాలయం పునఃనిర్మాణ పూజా ( శ్రీ సీతారామ చంద్ర స్వామి నూతన ఆలయ నిర్మాణ ప్రారంభోత్సవం) కార్యక్రమంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ రామబ్రహ్మంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శంకుస్థాపన కార్యక్రమానికి ముహూర్తాన్ని నిర్ణయించి ఖమ్మం నగర పుర ప్రముఖుల సమక్షంలో జరుపుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. శంకుస్థాపన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ధర్మాధికారి సర్వదేవభట్ల అనంతరామం, శృంగేరి శంకరమఠం కి హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

# అన్ని పోలింగ్ బూత్‌ల్లో వసతులు ఉండేలా చూడాలి





**-ఈ నెల 30,31న పోలింగ్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం**

**- పినపాక ఆర్వో, ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 27:** అన్ని పోలింగ్ బూత్‌ల్లో అవసరమైన అన్ని వసతులు ఉండేలా చూడాలని పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలంలో పర్యటించారు. తొలుత మణుగూరు జడ్పీ కో-ఎడ్యుకేషన్ హైస్కూల్ నందు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూం ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. పినపాక నియోజకవర్గం(110)లోని 241 పోలింగ్ స్టేషన్లలో అన్ని వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అన్ని రకాల ప్రభుత్వ ఇంజనీరింగ్ శాఖల అధికారులకు వసతులు కల్పించాలని ఆదేశించినట్లు ఆయన చెప్పారు.

ఈ నెల 30,31న పోలింగ్ సిబ్బందికి మొదటి శిక్షనా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో, మణుగూరు తహాసీల్దార్ రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధు, రైతుబీమా కావాలంటే బీఆర్ఎస్ అధికారంలోకి రావాలి

**- గడప గడపకు బీఆర్ఎస్ పథకాలు**

**- గూడెం అభివృద్ధికి శాయశక్తులా పనిచేసినా**

**- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**



**లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 27 – ప్రభాతవార్త:** రైతుబందు, రైతుబీమాకావాలంటే బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని, గడపగడపకు బీఆర్ఎస్ పథకాలు అందుతున్నాయని, గూడెం అభివృద్ధికి నా సాయశక్తులా పనిచేశానని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని హేమచంద్రాపురం గ్రామంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నా హయంలోనే నియోజకవర్గానికి వేల కోట్ల నిధులు తెప్పించానని, అభివృద్ధికి, అభివృద్ధి నిరోధకలకు మధ్య యుద్ధం ఇది అన్నారు. కొత్తగూడెంలో 50 వేల మంది ప్రభుత్వ లబ్దిదారులు ఉన్నారని, వచ్చేనెల 5వ తేదీన కొత్తగూడెంలో జరిగే కేసీఆర్ సభను విజయవంతం చేయాలని కోరారు. నవంబర్ 30న జరగనున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఆయన విస్తృతంగా ప్రచారం చేశారు.

మహిళలు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమంలో పాల్గొంటూ వనమాకు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. చిన్న పెద్ద తేడా లేకుండా రాకను పురస్కరించుకొని ఇండ్ల నుంచి బయటికి వచ్చి అభివాదం చేస్తున్నారు. అదే తరహాలో ఎమ్మెల్యే సైతం ప్రజలకు అభివాదం చేస్తూ ఉత్తేజపరుస్తున్నారు. డప్పు వాయిద్యాలు, నృత్యాలు, కోలాటాలతో ఆయా గ్రామాలకు వెళ్తున్న వనమాకు ప్రజలు ఎదురెళ్లి ఎన్నికల ప్రచారానికి తీసుకెళ్తున్నారు.

అదే విధంగా హేమచంద్రాపురం, కారుకొండ రామవరం, తెలగ రామవరం, గడ్డిగుట్ట తదితర ప్రాంతాల్లో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## పీహెచ్‌సీలు తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో శిరీష

**చంద్రుగొండ, అక్టోబర్ 27 – ప్రభాతవార్త:**



చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మం డలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శుక్రవారం జిల్లా వైద్యాధికారిణి శిరీష సందర్శించారు. చం ద్రుగొండ పీహెచ్‌సీలో నవజాత శిశువు మృతి చెందిన సంఘటనపై పీహెచ్‌సీ వైద్యాధికారి తనూజ నంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలు సమయానికి ఆహారం తీసుకొని విశ్రాంతి తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలోనే కాన్పులు చేయించాలన్నారు. గర్భిణీలకు చెందిన రికార్డులను ఆమె పరిశీలించారు. సీజనల్ వ్యాధుల తీవ్రతను వైద్యాధికారిణి అడిగారు. ఆస్పత్రిలో అన్ని రికార్డులు పరిశీలించారు. అనంతరం ఎర్రగుంట పీహెచ్‌సీని సందర్శించారు. వైద్యాధికారి ప్రియాంకతో మాట్లాడారు. సీజనల్ వ్యాధుల పరిస్థితి ఎలా ఉందని విచారించారు. ఎర్రగుంట పీహెచ్‌సీలో గర్భిణీలతో మాట్లాడారు. ఆమె వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సుకృత పాల్గొన్నారు.

## సరైన పత్రాలు చూపించి తిరిగి వాహనాలు పొందవచ్చు

**- జిల్లా పోలీస్ వాహనాల అధికారి సుధాకర్**

**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 27 – ప్రభాతవార్త:**



జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో పలు కేసులతో సంబంధం ఉన్న 307 బైక్‌లు, 7 కార్లు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రాపురంలో ఉంచడం జరిగిందని జిల్లా పోలీస్ వాహనాల అధికారి (ఎంటీవో) సుధాకర్ తెలిపారు. ఈ వాహనాలకు సంబంధించి సరైన పత్రాలను చూపించి తమ వాహనాలను పొందవచ్చని చెప్పారు. ముందుగా ఈ వాహనాలకు సంబంధించి సరైన పత్రాలను సంబంధించి పోలీస్ స్టేషన్లలో సమర్పించి అక్కడి నుంచి రుజువు పత్రాన్ని పొంది మోటార్ వాహనాల అధికారి కార్యాలయంలో సమర్పించి తిరిగి వారి వాహనాన్ని పొందవచ్చని తెలిపారు. జిల్లా ఎస్పీ వినీత్ సూచనల ప్రకారం ఈ అన్‌క్లైమ్డ్ వాహనాల జాబితాను జిల్లా పోలీస్ సోషల్ మీడియా ఖాతాల్లో ఉంచడమైందని తెలిపారు. కాబట్టి ఈ వాహనాల యజమానులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## తండ్రి విజయాన్ని కాంక్షిస్తూ తనయుడి ప్రచారం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ వారి తనయుడు డాక్టర్ పువ్వాడ నయన్ రాజ్ శుక్రవారం సర్దార్ పటేల్ స్టేడియంలో మార్నింగ్ వాకర్స్, వివిధ క్రీడాకారులను కలిసి బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు తమ ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఖమ్మం అభివృద్ధిని కొనసాగించటానికి కారు గుర్తుపై ఓటు వేసి మళ్ళీ అజయ్ కుమార్‌ని ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో యువజన్ నాయకులు సరిపూడి సతీష్, పోట్ల శ్రీకాంత్, పునుకొల్లు పృధ్వి, కూరాకుల వెంకటేశ్వర్లు సరిపూడి గోపి సందేశ్, వల్లభనేని సాయి, సరిపూడి వెంకటేశ్వర్లు, లగడపాటి నవీన్, వలి, సామినేని ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# అనునిత్యం మీ వెంటనే ఉన్నా..

**-కరోనా సమయంలో కాకరకాయ పంచని వ్యక్తి మనకు అవసరమా**

**-క్రిస్టియన్ సంస్థలకు సంబంధించిన భూములు, చర్చ్‌లకు అండగా నిలబడ్డాను**

**-మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
ఖమ్మం నగరంలో 26వ చర్చ్ కాంపౌండ్‌లోని పీస్ కమిటీ చైర్మన్ పల్లా రాజశేఖర్ ఆధ్వర్యంలో వారి నివాసంలో ఆత్మీయ సమ్మేళనంలో నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని, ప్రసంగించారు. ఎమ్మెల్యేగా నా ప్రయాణం ప్రారంభించిన నాటి నుండి నేను మీ వెంట ఉండి మీ కష్టాల్లో, బాధల్లో, ఇబ్బందుల్లో, సంతోషంలో, ఆనందంలో పాలు పంచుకున్నానని అన్నారు. ప్రజల కష్టాల్లో కనపడని వ్యక్తి, కరోనా సమయంలో కాకరకాయ పంచని వ్యక్తి మనకు అవసరమా అని ప్రశ్నించారు. నా అభిమతం అభివృద్ధి మాత్రమే అని, ఏ స్వార్థం లేకుండా పని చేస్తున్నానని, కొనసాగుతున్న అభివృద్ధి అగకుడదు అంటే బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. క్రిస్టియన్ సంస్థలకు సంబంధించిన భూములు, చర్చ్‌లకు అండగా నిలబడ్డాను అని గుర్తు చేశారు. క్రిస్టియన్ కుటుంబాల్లో, వారి మనసుల్లో నా స్థానం పదిలం అని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మళ్ళీ ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్‌కి మద్దతు ప్రకటించారు. ఈ సమ్మేళనంలో ఏంపీ నామా నాగేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, రాంబ్రహ్మం, బిషప్ కొడిరెక్క పద్మారావు, డిసిసిబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, ఏర్పుల కిషోర్, సురేష్, సుధాకర్, పల్లా కిశోర్, కనపర్తి సంజీవరావు, కొమ్ము నాని పాల్గొన్నారు.

# కార్పొరేటర్‌లను ప్రలోభ పెట్టి లాక్కుంటున్న కాంగ్రెస్ నాయకులు

**-ఫోటో దిగి సోషల్ మీడియాలో పెడితే గొప్ప అయిపోరు**

**-ఇంకా ఎక్కువ మంది కార్పొరేటర్లు వస్తారు**

**-బలహీన వర్గాల కార్పొరేటర్లను డబ్బు ఆశ చూపి లొంగ తీసుకోవడం కాంగ్రెస్ పార్టీ దుశ్చర్య**

**-నగర మేయర్ పునుకొల్లు నీరజ**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమవేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ.. 42వ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ పాకలపాటి విజయ నిర్మల కాంగ్రెస్ పార్టీలో చేరారు అని, కాంగ్రెస్ పార్టీ వారు బీఆర్ఎస్ కార్పొరేటర్లను ప్రలోభ పెట్టి పార్టీలోకి తీసుకుని వెళ్తున్నారని మండిపడ్డారు. గతంలో ఇలా పార్టీ మారిన డివిజన్‌లలో ఎక్కువ మెజార్టీ వచ్చిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. కార్పొరేటర్లను, నాయకులను ప్రలోభ పెట్టి పార్టీలోకి తీసుకుని, వారితో ఫోటో దిగి సోషల్ మీడియాలో పెడితే గొప్ప అయిపోరని ఎద్దేవా చేశారు. ఇంకా ఎక్కువ మంది కార్పొరేటర్లు వస్తారని అన్నారు. మేయర్ కూడా పార్టీ మారుతున్నారని పుకార్లు పుట్టిస్తున్నారని, నేను మంచి కుంటుంబంలో పుట్టిన నేను అటువంటి చిల్లర రాజకీయాలు చేయనని, మంత్రి పువ్వాడ అజయ్‌ను మోసం చేయాలని, వేరే పార్టీకి, గూటికి చేరాల్సిన అవసరం నాకు లేదని స్పష్టం చేశారు. నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు మాట్లాడుతూ.. పాకాలపాటి విజయ నిర్మల, శేషగిరి గతంలో రెండు సార్లు పోటీ చేసి ఓడిపోయారని, మంత్రి పువ్వాడ ఆయనకు సీట్ ఇచ్చి దగ్గరుండి గెలిపించారని, ఆ విశ్వాసం కూడా లేకుండా పార్టీ మారడనం సిగ్గు చేటు అన్నారు. డివిజన్ ప్రజలు మంత్రి పువ్వాడ అజయ్‌ను చూసి విజయ నిర్మల శేషగిరికి ఓటు వేసి గెలిపించారని వాళ్లకు ప్రజల్లో అంత గుర్తింపు లేదు విమర్శించారు. బలహీన వర్గాల కార్పొరేటర్లను డబ్బు ఆశ చూపి లొంగ తీసుకోవడం కాంగ్రెస్ పార్టీ దుశ్చర్య అని, వారి బుద్ధి మారో మారు నిరూపించుకున్నారని అన్నారు. ఇతర కార్పొరేటర్లు సైతం పార్టీ మారతారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం చేస్తున్నారని, ఎక్కువ పొంగిపోకండి అప్పుడే అయిపోలేదు ప్రజాక్షేత్రంలో మీకు ప్రజలే బుద్ధి చెప్పడం ఖాయం అని అన్నారు.

# స్ట్రాంగ్ రూం వద్ద 24 గంటల పటిష్ట బందోబస్తు

**అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**



ఖమ్మం,అక్టోబర్ 27, ప్రభాతవార్త ః
స్ట్రాంగ్ రూం వద్ద 24 గంటల పటిష్ట బందోబస్తు చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్, సాంఘీక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో ఏర్పాటుచేసిన వైరా నియోజకవర్గ ఇవిఎం స్ట్రాంగ్ రూం ను సందర్శించి, భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైరా నియోజకవర్గ స్ట్రాంగ్ రూమ్ తనిఖీ చేపట్టినట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ చుట్టూ సిసి కెమెరాల ఏర్పాటు చేసినట్లు, ఏర్పాటు చేసిన ప్రతి సిసి కెమెరా పనిచేయునట్లు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 24 గంటల పోలీస్ పహారా ఉండాలన్నారు. తహసీల్దార్ ప్రతిరోజు స్ట్రాంగ్ రూమ్ సందర్శించి, భద్రతా ఏర్పాట్లు పరిశీలించాలన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలన్నారు. అనంతరం వైరా తహసీల్దార్ కార్యాలయం నుండి జిల్లాలోని అందరూ తహసీల్లార్ లతో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం పై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అదనపు కలెకటర్ సమీక్ష నిర్వహించారు. శనివారం సాయంత్రం లోగా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం చేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. ఈ సందర్భంగా వైరా తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ శ్రీకాంత్, అధికారులు తదితరులు వున్నారు.








# ప్రతి ఒక్కరూ తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలి

**-శాసనసభ సాధారణ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్(ఆర్ఓ) ఆదర్శ్ సురబి**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
శాసనసభ సాధారణ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్(ఆర్ఓ) ఆదర్శ్ సురభి ఐఏఎస్ ఎన్టీఆర్ సర్కిల్‌లో ఉన్నటువంటి గౌడ్ పీజీ కాలేజ్ గోడపైన డెమోక్రసీ ఆఫ్ వాల్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది. ఈ కాంపిటీషన్‌లో డీఆర్ఎస్ డిగ్రీ కాలేజ్, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కాలేజ్, ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ పీజీ కాలేజ్ పిల్లలతో పెయింటింగ్ కాంపిటీషన్ నిర్వహించి నవంబర్ 30వ తారీఖునా జరగబోయే పోలింగ్ రోజున ప్రతి ఒక్కరూ తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎటువంటి ప్రలోభాలకి భయభ్రాంతులకు లోను కాకుండా మీ యొక్క ఓటు హక్కును ఉపయోగించుకోండని సూచించారు. ఎటువంటి ఫిర్యాదులకైనా సివిలస్ యాప్‌ని సంప్రదించండి అనే వాటి పైన పెయింటింగ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కళ్ల ఓటు ఎందుకు వేయాలనే దానిపైన కూడా పెయింటింగ్ చేశారు.

# పలువురు పుర ప్రముఖులను కలిసిన మంత్రి పువ్వాడ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:





ఖమ్మం నగరంలోని పలువురు పుర ప్రముఖులు దండా గురవయ్యా, దండా సత్యవతి, దొండపాటి వెంకటేశ్వర్లు, కృష్ణారావు, శ్రీనివాసరెడ్డి, వెంకట్ రెడ్డి, పంది హనుమంత్ రావు కుటుంబం, బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి, ఆళ్ళ నారాయణ, దిరిజశాల వెంకటేశ్వర రావు, కమతం రామారావు, కొండేటి గోపి, డాక్టర్ బత్తుల సరోజ, జానకిరామయ్యల కుటుంబం, రెమిడీచర్ల మాధవరావు లీలావతి దంపతులు, పొట్రు వేణుగోపాల్, తుళ్ళూరు రామారావు, ఏ.మురళీ ధర్ రావు ఉషా రాణి దంపతులు, బండ్ల సత్యనారాయణ సరోజినీ కుటుంబం, కమతం రామకృష్ణా, చింతల వెంకన్న, కర్నాటి సంధ్య, సుధాకర్, రామా కోటయ్యల కుటుంబాలను ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. రానున్న ఎన్నికల్లో తనకు పూర్థి మద్దతు తెలిపి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి నీరజ, కురాకుల వలరాజ్, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, వల్లభనేని రామారావు, కాటా సత్యనారాయణ బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.




# పినపాక కాంగ్రెస్ అభ్యర్థిగా పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 27 :*

తెలంగాణ శాసన సభకు ముచ్చటగా మూడోవ సారి జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పినపాక స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు పేరును ఏఐసీసీ శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రంలోని 119 స్థానాలకు గాను రెండవ జాబితాను విడుదల చేసిన ఏఐసీసీ 45 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించగా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించి ఖరారు చేసిన ముగ్గురు అభ్యర్థుల్లో పాయంకు స్థానం దక్కింది. అత్యంత ఉత్కంట భరితమైన ఆశావాహుల జాబితా నుంచి పాయం వెంకటేశ్వర్లు పేరు ఖరారుకుగాను ఏఐసీసీ, పీసీసీలు అనేక వడపోతలు, సర్వేలు నిర్వహించింది. వీటి ఆధారంగా అధికార బీఆర్ఎస్‌కు గట్టి పోటి ఇవ్వగల అభ్యర్థిగా పాయం వెంకటేశ్వర్లును ఎంపికచేసింది. పినపాక నియోజకవర్గం నుంచి బరిలో ఉన్న అభ్యర్థుల్లో ప్రధాన పోటీ ద్విముఖంగానే కొనసాగుతుండడంతో పాయం, రేగాల మధ్య పోరుపై నియోజకవర్గ వ్యాప్తంగా ఆసక్తికర చర్చకొనసాగుతుంది. హస్తం గుర్తుపై కాంగ్రెస్ అభ్యర్థిగా పినపాక శాసన సభ స్థానం నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రికార్డుతో మూడవ సారి కారుగుర్తుపై బీఆర్ఎస్ అభ్యర్థిగా రేగా కాంతారావు, ఈ సారి బరిలోకి దిగుతున్నారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా రేగా కాంతారావు పాయం పైనే విజయం సాధించగా ముచ్చటగా మూడవ సారి జరుగుతున్న ఈ ఇరువురి మధ్య పోటి ఎన్నో ప్రత్యేకతలు సంతరించుకుంది. గత ఎన్నికల్లో హస్తం గుర్తుపై కాంతారావు, కారుగుర్తుపై పాయం పోటి చేయగా నాటి టీఆర్ఎస్ గాలిలోను పాయం తన ప్రత్యర్థిపై విజయం సాధించలేకపోయారు. మారిన పరిణామాల్లో ఈ ఇరువురు ప్రత్యర్థులు పార్టీలు మారడంతో పోటి ఇద్దరి మధ్యనే అయినప్పటికీ గుర్తులు మారడంతో విజయం ఎవరిని వరిస్తుందోనన్న చర్చ ఓటర్లలో ఆసక్తిరేపుతోంది. ఇప్పటికే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని బూర్గంపాడు నియోజకవర్గం నుంచి 2004లో ఎమ్మెల్యేగా గెలిచి శాసన సభలో అడుగుపెట్టిన అనుభవంతోపాటు 2014లో వైఎస్ఆర్‌సీపీ పార్టీ నుంచి తెలంగాణ రాష్ట్రంలోని పినపాక శాసన సభ స్థానం నుంచి గెలువడమే కాక ఆ పార్టీ శాసన సభ పక్ష నేతగా తెలంగాణ అసెంబ్లీలో తన ప్రస్థానాన్ని కొనసాగించిన రాజకీయం అనుభవంతో తన చిరకాల ప్రత్యర్థి రేగాపై ఖచ్చింతగా గెలువాలన్న గట్టి పట్టుదలతో పాయం వెంకటేశ్వర్లు ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ 6 గ్యారంటీలపై గట్టి నమ్మకంతో పాటు తన రాజకీయ గాడ్ ఫాదర్‌గా కొనసాగుతున్న పొంగులేటి చరిష్మాను గట్టిగా విశ్వసించే పాయం వెంకటేశ్వర్లు ఈ ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ రేగాపై గెలిచేందుకు ఇప్పటికే అనేక అస్త్రాలు సిద్ధం చేసుకున్నారు.



## మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలి

**-సీపీఎం మణుగూరు మండల నాయకులు సంత్రపల్లి సాంబశివరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 27 :*



మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అనేక రకాల సమస్యలతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని కనీసం డ్రింకింగ్ వాటర్ కూడా లేదని సీపీఎం మణుగూరు మండల నాయకులు సంత్రపల్లి సాంబశివరావు అన్నారు. ఆయన శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. విద్యార్థులు, అధ్యాపకుల టాయిలెట్స్‌లో వాటర్ సమస్యతో అవస్థలు పడుతన్నారని అన్నారు. 2018లో ఛార్జీ తీసుకున్న ప్రిన్సిపాల్ విద్యార్థులకు అందుబాటులో ఉండడటం లేదన్నారు. సమస్యలను పరిష్కరించడంతో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. కూర్చునేందుకు అధ్యాపకులకు ఛైర్స్ లేవన్నారు. రిజిష్టర్లు పెట్టేందుకు బీరువాలు కూడా లేక ఇబ్బందిపడుతున్నారని అన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన తెలిపారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల క్రమబద్ధీకరణ మ్యానిఫెస్టోలో పెట్టాలి

**-ప్రభుత్వ విప్ రేగాకు ఐఎఫ్‌టీయూ నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్27 :*



సింగరేణి కాంట్రాక్టు కార్మికుల క్రమబద్ధీకరణ అంశంతో పాటు హైపవర్ కమిటీ వేతనాల అమలుకు చర్యలు తీసుకుంటామని బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టాలని కోరుతూ మణుగూరు ఏరియా ఐఎఫ్‌టీయూ నాయకులు శుక్రవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు నాసర్‌పాషా, ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్, వీర్రాజు, రామకృష్ణ, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బచ్చన్నపేటలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

*బచ్చన్నపేట, అక్టోబరు 27 ప్రభాతవార్త :*

రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలనే ధ్యేయంతోనే ప్రభుత్వం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందని, రైతులు అందులోనే ధాన్యం విక్రయించాలని జనగామ డీపీఎం వినితరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బచ్చన్నపేట, చిన్నరామన్‌చర్ల, పోచన్నపేట గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆమె ఏపీఎం నాగేశ్వరావుతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా కేంనరదాలకు ధాన్యం తీసుకరావాలని కోరారు. కార్యక్రమంలో కేంద్రం నిర్వాహకురాలు యాదలక్షీనమ, లలిత, ఉమారాణి, యాదలక్ష్మీ, మంగ, చైతన్యలతోపాటు సీసీలు విజయలక్ష్మీ,నర్సింహులు, సత్యనారాయణ పాల్గొన్నారు.

## మల్లెల మడుగు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**-ఇద్దరు యువకులు మృతి**

*అశ్వాపురం ప్రభాతవార్త:*





మండల పరిధిలోని మల్లెల మడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముందు మొండికుంట నుండి సారపాక వెళ్లే ప్రధాన రహదారిపై శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మొండికుంటకు చెందిన ఇద్దరు యువకులు మృతి చెందారు. ప్రత్యేక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం మొండికుంటకు చెందిన మీసేవ నిర్వహకులు, మనం పత్రిక విలేకరి కందిమల్ల శ్రీధర్ రెడ్డి(35), కేటీపీఎస్‌లో ఉద్యోగం చేస్తున్న ఎడ్ల సంతోష్ రెడ్డి(26) మోటార్ సైకిల్‌పై మొండికుంట నుండి భద్రాచలం వెళ్తుండగా పాఠశాల ముందు లైట్‌లు లేకుండా వేగంగా వచ్చి ట్రాక్టర్ ఢీ కొనడంతో ఎడ్ల సంతోష్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందగా, శ్రీధర్ రెడ్డిని 108లో భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స ప్రారంభిస్తుండగా మృతి చెందాడు. ఎడ్ల సంతోష్‌రెడ్డికి నవంబర్ 1వ తేదీన వివాహం ఉన్నందున నూతన దుస్తులు కొనడానికి భద్రాచలం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

## ప్రభుత్వ ఆస్తులు కాపాడాలి

*తరిగొప్పుల, అక్టోబరు 27 ప్రభాతవార్త :*

ప్రజా శ్రేయస్సు కోసం వినియోగించుకోవల్సిన కుంట శిఖం ప్రభుత్వ భుములు ఆక్రమణకు గురవుతున్నాయని బీజేపీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మార్వో నాగదివ్యకు ఈసందర్భంగా మెమోరాండం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాన రహదారికి అతి దగ్గరలో ఉన్న సర్వేనంబర్ 275, 277, 278 తరిగొప్పుల కుడుకుంట శిఖం, ప్రభుత్వ భూములలో కొందరు అక్రమ కట్టడ నిర్మాణాలు చేపడుతున్నారని, ప్రస్తుతం అధికారులు, రాజకీయ నాయకులు ఎన్నికల ప్రచార నిర్వహణలో ఉండగా ఇదే అదనుగా భావించి ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, నిర్మాణాలు ఆపివేయించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కుంట శిఖాన్ని ప్రజా ఆస్తులను కాపాడాలని తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి పబ్బోజు రామబ్రాహ్మాచారి, తలకొక్కుల శ్రీనివాస్, కొన్నెరాజు, వీరకుమార్, మేకల కిష్టయ్య పాల్గొన్నారు.

## కామారెడ్డిగూడెంలో కాంగ్రెస్‌పార్టీ సంక్షేమ కార్డుల పంపిణీ

*దేవరుప్పుల, అక్టోబరు 27 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కృష్ణమూర్తి, యువజన ప్రతినిది ఉప్పల అనిల్ సూచనల మేరకు హనుమాండ్ల ఝాన్సమ్మ, కోడలు యశస్వినిరెడ్డి కాంగ్రెస్ పార్టీ గెలుపుకై శుక్రవారం కామారెడ్డిగూడెంలో ఇంటింటికి కాంగ్రెస్ ఆరు గ్యారంటీల కార్డులను పంపిణీ చేపట్టారు. పాలకేంద్రం చైర్మన్ ఎండి.రసూల్, గ్రామ అధ్యక్షుల ఒడపల్లి పుల్లయ్య, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు కొంగరి ఉమేష్, ఉపాధ్యక్షులు పులిపంపులసురేష్, కోశాధికారి మారపల్లి మురళి, చింత నిఖిల్, చింత అశోక్, నారెడ్డి నర్సిరెడ్డి, స్వామి, చింత వెంకన్న, గుండు మల్లికార్జున్, కుమార్, యాదగిరి, జిలకర కిషన్, పాల్గొన్నారు.

## గల్లీ గల్లీకి బీఆర్ఎస్ ప్రచారంలో పార్టీ నాయకులు

*చిల్పూర్, అక్టోబరు 27 ప్రభాతవార్త :*

చిల్పూర్ మండలంలో నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపుకోసం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు శుక్రవారం బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, జిల్లా జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి మండలకేంద్రం, ఫతేషాపూర్, గార్లగడ్డతండా, కిష్టాజీగూడెం, వంగళప్పలి, రాజవరం, చిన్నపెండ్యాలలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కడియం శ్రీహరిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఇల్లందుల హరిబాబు, జనగామ యాదగిరి, తాళ్లపల్లి పురుషోత్తం, కొయ్యడ రాందాస్, సాధం నరసింహులు, వెంకటయ్య, చేరాలు, మల్లారెడ్డి, వేముల వెంకటేశ్వర్లు, మారపాక వెంకటస్వామి, మారపాక రాజు, పుట్ట రాజశేఖర్‌రెడ్డి, డా.వెంకట్రాజం, ఎర్రబెల్లి శ్రీను, ఆనందం, రవి, సాదం, విష్ణువర్ధన్, పార్నంది ఉప్పలయ్య, అజయ్, పురుషోత్తం, రాజు పాల్గొన్నారు.

**– నేడు జరగబోయే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి:**

నియోజకవర్గ కేంద్రంలో జరగబోయే ప్రజా ఆశీర్వాద సభను అన్ని మండలాల నుంచి ప్రజలు భారీగా వచ్చి విజయవంతం చేయాలని చిల్పూర్ మండలసర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, దేవస్థాన కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, మండలసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మామిడాల లింగారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు ఇల్లందుల హరిబాబు పాల్గొన్నారు.

# అట్టహాసంగా శ్రీవేట వేంకటేశ్వరస్వామి బ్రహోత్సవాలు

*గార్ల, అక్టోబర్27 ప్రభాతవార్త:*

గార్ల మర్రిగూడెం సమీపాన స్వయంభూ పుణ్యక్షేత్రం శ్రీపురము, శ్రీపురముగా పిలవబడుతున్న దేవస్థానంలో పాంచరాత్ర ఆగమశాస్త్ర ప్రకారం వైభవంగా జరగబోయే బ్రహ్మోత్సవాలకు శ్రీవేంకటేశ్వరస్వామి పెళ్ళికుమారుడిగా ముస్తాబై గార్లనుండి శుక్రవారం సాయంత్రం వైభవంగా అలంకరించిన రధంలో హట్టహాసంగా బయలుదేరాడు. గురువారం స్థానిక పాఖాల యేటి నుండి దేవాదాయ ధర్మదాయశాఖ కార్యనిర్వహణ అధికారి జి నందనం కవిత, ఆలయచైర్మన్ బాణోత్ అమర్‌చంద్, కమిటిసభ్యులు, సర్పంచ్ అజ్మీరబన్సిలాల్, వేదపండితులు, ప్రముఖులు తీసుకొచ్చిన గంగాజల కలశతీర్థంను మంత్రోత్సరణాలతో శ్రీదేవి, భూదేవి, గోదాసమేత శ్రీవేవెంటేశ్వర స్వామివారికి తిరుమంజనసేవ(అభిషేకం) జరిపించారు. శుక్రవారం సాయంత్రం నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాలకు గార్లలోని స్వామివారి ఆలయలంలో స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి, పూలమాలలతో అలంకరణతో పెళ్ళికుమారుడుగా ముస్తాబై అట్టహాసంగా పూలమాలలతో అలంకరించిన రథంపై కళ్యాణానికి మేళతాళాలతో వేదమంత్రాల నడుమ ఘనంగా బయలుదేరు రథాన్ని ఎండోమెంట్ అధికారిణి నందనం కవిత, ఆలయచైర్మన్ బాణోత్ అమర్‌చంద్, సభ్యులు, బూడిద రాణి, మేకల వెంకటేశ్వర్లు, మల్లం నరేక్షన్ నరేందర్,



మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ పాలకాయలు కొట్టి స్వామివారికి హరతుల అందించి ప్రారంభించారు. . స్థానిక పురవీధుల గుండా భక్తమండలి, మహిళలు కోలాటాలతో ఉత్సవ విగ్రహాలను రథంపై ఊరేగింపుగా ప్రదర్శిస్తుండగా ప్రతి ఇంటి నుండి స్వామివారికి పాలకాయలు కొట్టి హారతులు అందించారు. ఎస్సై బాణోత్ వెంకన్న పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించగా ఉత్సవవిగ్రహాలు మర్రిగూడెం చేరుకున్నారు. రాత్రి 8.05గం.లకు స్వస్తివాచనము, విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, రక్షాబంధన్, రుత్విగ్వరణం, అంకురారోహణం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించబడును. 28న శనివారం మధ్యాహ్నం 12.15గం.లకు శ్రీదేవి, భూదేవి, సమేత వేటవెంకటేశ్వర స్వామివారి తిరుకళ్యాణోత్సవానికి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించి స్వామి వారి కృపకు ప్రాప్తులు కాగలరని దేవాదాయశాఖ కార్యనిర్వహణ అధికారిణి, ఆలయ కమిటి కోరారు. ఈకార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణ అధికారిణి నందనం కవిత, దేవస్థాన ఆలయచైర్మన్ బాణోత్ అమర్‌చంద్, ఉపాధ్యక్షులు బూడిదరాణి, ప్రధాన కార్యదర్శి మాళోత్ రమేష్, కార్యవర్గసభ్యులు మేకల వెంకటేశ్వర్లు, మల్లం పరీక్షన్ నరేందర్, సర్పంచులు అజ్మీర బన్సిలాల్, టిటిడి ధర్మప్రచార మండలి సభ్యులు మాళోత్ రాములునాయక్, పుల్లఖండం రమేష్‌బాబు, పర్చూరి కుటుంబరావు, వేమిశెట్టి శ్రీనివాస్ కవిత, శ్రీనివాస్‌గుప్తా, కనఖశేఖరం, అర్చకులు రామాయణం రామాచార్యులు, యాదగిరిస్వామి, రమేష్‌స్వామి, సత్యనారాయణస్వామి, భక్తులు మాళోత్ మాణిక్యమ్మ, కంఠంలక్ష్మీ, వాణి, కోళాట భక్తజన మండలి తదితరులున్నారు.

# నేడు వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేటవేంకటేశ్వరుని కళ్యాణం

*గార్ల అక్టోబర్27 ప్రభాతవార్త:*

గార్ల మర్రిగూడెం సమీపాన తిరుమల తిరుపతి ఏడుకొండల నుండి స్వయానా వేటమార్గాన వచ్చి స్వయంభూగా వెలసిన శ్రీవేటవెంకటేశ్వరుని స్వయంభూ పుణ్యక్షేత్రం శ్రీపురము శ్రీనిలయంగా పిలవబడుతున్న దేవస్థానంలో శుద్ద పౌర్ణమి శనివారం మద్యాహ్నం 12.15గం.లకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేట వేంకటేశ్వరస్వామి తిరుకళ్యాణం వైభవంగా నిర్వహించుటకు ఏర్పాటు పూర్తి చేసినట్లు దేవస్థానం కార్యనిర్వహణ అధికారిణి నందనం కవిత, ఆలయ చైర్మన్ బాణోత్ అమర్‌చంద్ శుక్రవారం తెలిపారు. గార్లమండల పరిధిలోని మర్రిగూడెం సమీపంలో వెలసిన శ్రీవేట వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం శుద్దపౌర్ణమి ఉదయం 6గం.లకు ప్రాబోదకి, 7గం.లకు నిత్యహవనము, ద్వజాప్రతిష్టాదులు, 9గం.లకు ద్వజారోహణము, గరుథబలి,



10గం.లకు భేరితాడనము, దేవతాహ్వానము వంటి పూజాకార్యక్రమాలు నిర్వహించబడును. శ్రీదేవి, భూదేవి సమేత వేటవేంకటేశ్వర స్వామి ఉత్సవవిగ్రహాలను పూలమాలలతో అలంకరించిన సుందరమూర్తులను ప్రత్యేక రథంపై మంత్రోత్సరణ, మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకవచ్చి ఆలయం ఆవరణంలోని కళ్యాణ మండపంలో నింపుకొని పూజలు నిర్వహిస్తారు. అనాదిగా వస్తున్న ఆనవాయితీ ప్రతీయేటా లాగే ఈయేడాది కూడ మానుకోట జిల్లా డోర్నకల్ మండలం అమ్మపాలెం గ్రామం వాస్తవ్యులు మల్లంవారి వంశీకులు మల్లం వెంకటనారాయణ కమల దంపతులు అమ్మపాలెం గ్రామం తరుపున పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించు కోనున్నారు. మల్లం వంశీకులు, సర్పంచ్‌లు, ఆలయకమిటి సభ్యులు, ప్రముఖులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి పీటల మీద కూర్చొని కళ్యాణం జరిపించడం ఆనవాయితీ. వంశపారంపర్య అర్చకులు వేదమంత్రోత్సరణ, మేళతాళాలు, సన్నాయిల నడుమ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేటవెంకటేశ్వరుని కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఈకళ్యాణానికి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించి స్వామి వారి కృపకు ప్రాప్తులు కాగలరని దేవాదాయశాఖ, ఆలయకమిటి, అర్చకులు, కోరుతున్నారు.

# బిఆర్ఎస్‌లో చేరింది మా కార్యకర్తలు కాదు

## -భాస్కర్‌రావు మెప్పుకోసం తిప్పలు పడుతున్న అధికార పార్టీ నాయకులు

*మాడ్గులపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:*

మిర్యాలగూడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మెప్పు పొందేందుకు మండల ప్రజలను తప్పుదోవ పట్టించేం దుకు అధికార పార్టీ నేతలు వందలాది మంది బిఆర్ఎస్ పార్టీలో చేరుతున న్నట్లు ప్రకటిస్తూ అంకెల గారడీ చేస్తున్నారని మాడ్గుల పల్లి జడ్పీటిసి పుల్లెంల సైదులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల మండల పరిధిలోని పాములపాడులో 300మంది, చిరుమర్తి గ్రామంలో స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ నాంపల్లి శ్రీశైలం ఆధ్వర్యంలో 400 మంది కల్వలపాలెంలో 70, ఇస్కబావిగూడెం గ్రామపంచాయతీలో 30కుటుంబాలు మొత్తంగా 1500మంది కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చిరుమర్తి గ్రామానికి ఎమ్మెల్యే భాస్కర్‌రావు వద్దని వచ్చినట్ట యితే బ్రిడ్జి వద్ద సూసైడ్ చేసుకుంటామని స్థానికులు లొల్లి చేస్తే ఇంటలిజెన్స్ అధికారుల ద్వారా విషయం తెలుసుకున న్న ఎమ్మెల్యేను ఊరిలోకి రాకుండా వెళ్లిన విషయం అందరికి తెలిసేందనన్నారు. చిరుమర్తిలో మొత్తం 900ఓట్లు ఉండవని అలాంటిది 400మంది బిఆర్ఎస్ పార్టీలో ఎలా చేరారో వారే సమాధానం చెప్పాలన్నారు. అదేవిధంగా ఆగామోతూ క్రర్‌లో దళితబందు 14యూనిట్లను 70మందికి పెంచుతున్నామని, కల్వలపాలెంలో 70, ఇస్కబావిగూడెం గ్రామపంచాయతీలో 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించడం అవాస్తవమని కేవలం దళితబంధు, బిసిబంధు పథకాలను ఆశగా చూపడంతో కొందరు కార్యకర్తలు పార్టీని వీడితే గొరంతను కొండంతలుగా చూపి ఎమ్మెల్యే మెప్పు పొందడం కోసం బిఆర్ఎస్ పార్టీ నేతలు పోటీ పడుతున్నారని ఆరోపించారు. నిజమైన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవ్వరూ బిఆర్ఎస్ పార్టీలో చేరడం లేదని అధికార పార్టీ ప్రలోభాలకు ఆశపడి బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారితో పార్టీకి ఏలాంటి నష్టం లేదన్నారు. సమావేశంలో పుల్లెంల నర్సింహ్మా, బట్టు మాధవరెడ్డి, ఆగా షఫీ, కట్టా సిద్ధార్థరెడ్డి, ఎరకల వెంకన్న అధ్యక్షుడు, అర్రురి నరేష్, కంకణాల పింగల్‌రెడ్డి, కంకణాల నాగిరెడ్డి, తులసిరెడ్డి, ప్రసాద్, బక్కయ్య, మంత్రాల వెంకట్‌రెడ్డి, కట్టా వెంకట్‌రెడ్డి, సతీష్, నాగిరెడ్డి, పుట్టా రాజయ్య, మోహన్ పాల్గొన్నారు.




## సోలార్ పవర్‌ప్లాంట్ వద్ద 54వ రక్షణ వారోత్సవాలు



*ఇల్లందు,అర్బన్,అక్టోబర్27, ప్రబాతవార్త:*

సింగరేణి సంస్థ అధ్వర్యంలో ఈ నెల 26 నుంచి వచ్చే నెల 3వ తేది వరకు నిర్వహించే 54వ రక్షణ వారోత్సవాల్లో భాగంగ స్థానిక అధికారులు సోలార్ ప్లాంట్ వద్ద శుక్రవారం నిర్వహించాంరు.ఈ సందర్భంగ కన్వినర్ దామోదదర్‌రావ,సేఫ్టి జీఎం ఇతర అధికారులు పాల్గొని కార్మికులకు రక్షణకు సంబంధించిన సూత్రాలను



బోధించారు.ప్రధానంగపని సమయంలో తప్పని సరిగా రక్షణ పరికరాలను ధరించాలన్నరు.కార్యాక్రమానికి ముందు కార్మికుల చేత రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యాక్రమంలో ఏరియా జీఎం జాన్‌ఆనంద్, రాజీవ్‌కుమార్,మల్లారపు మల్లయ్య,ఎంవీఎస్ఎస్ ప్రసాద్,అడిషన్ మేనేజర్ రజాక్ హుసేన్,డివైజీఎం,ఎంవీటీసీ మేనేజనర్ మహేష్,శ్యాంసన్, బొల్లంవెంకటేశ్వర్లు,మేనేజర్ పూర్లచందర్,సేఫ్టీ అధికారి శివప్రసాద్,ప్రాజెక్టు ఇంజనీర్ ఎం.చిన్నయ్య,సీనియర్ పర్సనల్ అధికారి సుధకార్, శ్రీనివాసు,రాజు,విజయ,శేఖర్,విరానాయక్ అధికారులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్‌కు ఉద్యమకారుడు రాజీనామా

*ఇల్లందు,అర్బన్ అక్టోబర్27, ప్రబాతవార్త:*



తెలంగాణ ఉద్యమకారుడు పట్టణ బిఆర్ఎస్ పార్టీ కమిటీ సభ్యుడు హరగోపాల్ శర్మ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు శుక్రవారం ఒ ప్రకటనలోపేర్కొన్నారు.తెలంగాణ ఆకాంక్షలకు వ్యతిరేకంగ పాలన సాగుతుందని, ఉద్యమకారులకు ఆన్యాయం జరుగుతుందని, ఉద్యమకారలకు అనేక అవమానాలు జరుగుతున్న పట్టించికునే నాయకులే కరవైయ్యారని తాను మనస్థాపానికి గురై పార్టీకి రాజీనామ చేస్తున్నట్లు తెలిపారు.

## కొత్త లింగాల కోట మైసమ్మ దేవాలయంలో హుండీల లెక్కింపు



*కామేపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కొత్త లింగాల కోట మైసమ్మ దేవాలయం లో హుండీలను ఖమ్మం దేవాదాయ శాఖ పరిశీలకురాలు ఆర్.సమత పర్యవేక్షణ లో శుక్రవారం ఆలయ నిర్వహణ అధికారి నల్లమోతు శేషయ్య, చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు సమక్షంలో లెక్కించడం జరిగింది.హుండీలను విప్పగా రూ.50227 (50 రోజులకు) రావడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డు కాంతమ్మ, కమిటీ సభ్యులు నరసింహచారీ, జూనియర్ అసిస్టెంట్ బడాటి వర ప్రసాద్, అర్చకులు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

హుజూర్‌నగర్‌రూరల్ ప్రభాతవార్త

గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గౌడ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు, న్యాయవాది కెఎల్‌ఎన్.ప్రసాద్ అన్నారు. హుజూర్‌నగర్‌లో జరిగిన గీత కార్మికుల, గౌడ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గీత కార్మికులకు లైసెన్స్‌లు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. హుజూర్‌నగర్‌లో 55 మందికి లైసెన్స్‌లు ఇప్పించామని, మరో 80 మందికి ఎన్నికల అనంతరం ఇప్పి చేందుకు కృషి చేస్తానన్నారు. అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా వెంటనే ఇప్పించేందుకు కృషి చేయడంతోపాటు ఏదైనా ప్రమాదం జరిగితే గీత కార్మికులకు రూ.15వేలు ఇచ్చి కుటుంబాలను ఆదుకుంటామన్నారు. దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబర్ ఎరగాని నాగన్నగౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘం అభివృద్ధికి కృషి చేస్తున్న కెఎల్‌ఎన్.ప్రసాద్ కొనియాడారు. టిసిఎస్ లైసెన్స్‌లు అన్ని గ్రామాల్లో పునరుద్ధరించుకొని గౌడ గీత సొసైటి ఎలక్షన్లకు గౌడ్‌లు సిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు తండు ఉపేందర్‌గౌడ్, సోమగాని రామ్మూర్తిగౌడ్, బాలబోయిన సత్యనారాయణగౌడ్, దొంతగాని వెంకటేష్‌గౌడ్, రామన్నగౌడ్, బుచ్చిబాబుగౌడ్, గుండు రమేష్‌గౌడ్, కాకి శ్రీధర్‌గౌడ్, వల్లపుదాసు కృష్ణగౌడ్, దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, పులి పాపయ్యగౌడ్, చెనగాని సైదులుగౌడ్, బంటు సైదులుగౌడ్, వల్లపుదాసు రాములుగౌడ్, కుక్కడపు నరేష్‌గౌడ్, కాసాని సతీష్‌గౌడ్, పండ్ల నరేందర్‌గౌడ్ తదితరులు

## ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 27 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో నేడు జరిగే (29.10.2023) మలిదశ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని మలిదశ ఉద్యమకారులు దొడ్డా నర్సింహారావు, చిలకరాజు అజయ్‌కుమార్, న్యాయవాది నగేష్ రాథోడ్‌లు అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గ సమస్యలమీద ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై సమావేశంలో చర్చించనున్నట్లు వారు తెలిపారు. వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు మెండె లక్ష్మినర్సు, పానుగంటి వెంకన్న, శీలం వీరయ్య, దుండిగల నారాయణ, రామనర్సమ్మ, లతీఫ్, జానీపాషా, కాల్వ వెంకటేశ్వర్లు, బాతుల వెంకన్న, పచ్చిపాల ఉపేందర్, గోరు వెంకన్న, మంగమ్మ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు చేయాలి

తిప్పర్తి, అక్టోబర్ 27, ప్రభాతవార్త:

అసెంబ్లీకి జరుగనున్న ఎన్నికల పోలింగ్ అనంతరం ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ తిప్పర్తి మండలంలో రాష్ట్ర గిడ్డంగులసంస్థ అనిశెట్టిదుప్పలపల్లిలోని గోదాంలో ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్‌కు ఏర్పాట్లు వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. మీడియాసెంటర్ ఏర్పాటుపై సూచనలు చేశారు. కౌంటింగ్‌హాల్ పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఏర్పాట్లు, విద్యుత్ సౌకర్యం, త్రాగునీరు, టాయిలెట్‌లు, ఇంటర్‌నెట్, సెల్‌ఫోన్, ఫ్యాక్స్ ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ఆర్‌డిఓ రవి, డిఎస్‌పి శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ కె.వి.రమణాచారి, పంచాయతీరాజ్, ఎస్.ఈ తిరుపతయ్య, సర్వే లాండ్ రికార్డ్స్ ఏడి.శ్రీనివాసులు, పౌర సరఫరాల శాఖ డియంనాగేశ్వర్‌రావు, విద్యుత్ శాఖ ఎస్.ఈ చంద్రమోహన్‌రెడ్డి, ఈ వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

## జీళ్ల చెరువు ఆశీర్వాద సభకు భారీగా తరలిన ప్రజలు

తిరుమలాయపాలెం, అక్టోబర్ 27, ప్రభాతవార్త :

స్థానిక ఎమ్మెల్యే పాలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా శుక్రవారం కూసుమంచి మండలంలోని జీళ్ళచెర్వు గ్రామంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు తిరుమలాయపాలెం మండలంలోని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలివెళ్లారు. సీఎం కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ ప్రజా ఆశీర్వాద సభకు మండలంలోని 40గ్రామ పంచాయతీల నుండి పార్టీ శ్రేణులు ఆటోలు, ట్రాక్టర్లు, డీసీఎంల ద్వారా సభకు చేరుకున్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న ఆధ్వర్యంలో బీరోలు, జల్లేపల్లి, జూపెడ, మేడిదపల్లి, ఎర్రగడ్డ, పిండిప్రోలు , తిరుమలాయపాలెం తదితర గ్రామాల నుంచి ప్రజలు భారీగా తరలివెళ్ళారు. ఆయా గ్రామాల సర్పంచులు వంచర్ల అలివేలమ్మ, సత్యనారాయణరెడ్డి, బండ్ల విజయ, సురేష్, భాషబోయిన శైలజ, వీరన్న, లంజపల్లి మోహినమ్మ, వెంకన్న, కొండబాల వెంకటేశ్వర్లు, పోలేపొంగు రామచంద్రు, పరికపల్లి శేఖర్, కొప్పుల శ్రీనివాస్, మలిదశ ఉద్యమకారులు షేక్ సలీం, షకీల్, పాషా, నాయకులు ఎక్కువ మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను సభస్థలికి తరలించారు. కాగా పార్టీ శ్రేణులు జై కందాళ, పాలేరు గడ్డ కందాళ అడ్డా అంటూ గట్టిగా నినాదాలు చేస్తూ ఆశీర్వాద సభకు చేరారు.

## బెల్టు షాపులపై ఎక్సైజ్ దాడులు



అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 27, ప్రభాతవార్త

ఎన్నికల కోడ్ అమలులో ఉండగా మండలంలో నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు సాగిస్తున్నబెల్టు షాపులపై శుక్రవారం కొత్తగూడెం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిఐ జయశ్రీ ఆదేశాల మేరకు ఎస్సై సాయికుమార్ దాడులు నిర్వహించి 6 వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారిపై బైండోవర్ కేసులు నమోదుచేసినట్లు తెలియజేశారు. అన్నపురెడ్డిపల్లి, మర్రిగూడెం, అబ్బుగూడెం, పెంట్లం, నామవరం, రాజాపురం గ్రామాలలోనిర్వహించిన ఈ దాడులలో నిర్వాహకుల వద్దనుండి 131 మద్యం సీసాలను స్వాధీనం చేసుకోవటం జరిగిందని, నిబంధనలకు వ్యతిరేకంగా మద్యం అమ్మకాలు సాగిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ దాడులలో ఎక్సైజ్ సిబ్బంది కిరణ్, రజిత, మౌనికలు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి



అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 27, ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి శిరీష శుక్రవారం ఆకస్మికంగాసందర్శించి తనిఖీ చేశారు. రికార్డులను, ల్యాబ్, ఫార్మసీని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తరచూ వైద్యపరీక్షలు చేయించుకోవాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలోనే కాన్పులు చేయించుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా గ్రామాలలో వైద్యశిబిరాలు నిర్వహించి ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలన్నారు. క్షేత్రస్థాయిలో గ్రామాలను సందర్శించాలని, తరచూ గురుకులాలలోని విద్యార్థులను పర్యవేక్షించాలని వైద్యాధికారులు ప్రియాంక, తన్మయిలను ఆదేశించారు. ఈమె వెంట జిల్లా అదనపు వైద్యాధికారి సుకృత ఉన్నారు.






## ఎన్నికల నిర్వహణపై అవగాహన



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త:

ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నికల నిర్వహణపై సెక్టోరియల్ అధికారులకు, జిపి సెక్రటరీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు ఇబ్బంది పడకుండా ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాలను, ఇతర సదుపాయాలపై వివరించారు. త్వరితగతిన నిర్దేశిత పనులను పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఎంపిఓ సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త:

రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ అని అశ్వారావుపేట మండల బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలో జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రైతులు బాగుపడాలని, ఆర్థికంగా నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో కెసిఆర్ రైతుబంధు తీసుకువచ్చారన్నారు. కాని రైతుబంధు ఆపేయమనడం కాంగ్రెస్ పార్టీ ఇసికెకు ఫిర్యాదు చేయడం చాలా దుర్మార్గమైన చర్య అని అన్నారు. తాము ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ తీరు చూస్తుంటే ఉచిత విద్యుత్, మిషన్ భగీరథ తదితర పథకాలను ఆపాలని కుట్ర చేస్తుందన్నారు. ప్రజలు రైతుబంధు ఇచ్చే బిఆర్ఎస్ కావాలో రైతుబంధు ఆపే కాంగ్రెస్ కావాలో ఆలోచించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, మోహన్‌రెడ్డి, యుఎస్ ప్రకాశరావు, సత్యవరపు సంపూర్ణ, బిర్రం వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నభోజన కార్మికులపై ఒత్తిడి సరికాదు

దమ్మపేట, అక్టోబర్ 27 ప్రభాతవార్త:



అల్పాహార పథకాన్ని స్వంత డబ్బులతో అమలు చేయాల్సిందేని మధ్యాహ్నభోజన కార్మికులపై ఒత్తిడి తీసుకువచ్చి బలవంతంగా వండించడం సరికాదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జునన అన్నారు. శుక్రవారం మండలపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అల్పాహార స్కీమ్ విద్యార్థుల ఆరోగ్యాన్ని ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని తీసుకువచ్చింది కాదని కేవలం ఎన్నికల్లో ఓట్లు కోసమేనని ఆరోపించారు. విద్యార్థుల మెనూకు, వంట కార్మికుల వేతనంకు సంబంధించి ఎటువంటి గైడెన్స్‌లు లేనప్పుడు బ్రేక్‌ఫాస్ట్ తయారు చేసిపెట్టే వంట కార్మికుల బిల్లుల బాధ్యత ఎవరు తీసుకుంటారని ప్రశ్నించారు. ఈ స్కీమ్ అమలుకు జీవోతో పాటు అడ్వాన్స్ డబ్బులు ఇవ్వాలని పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరమ్మ, జ్యోతి, సత్యవతి, శ్రీలత, జయ, సుగుణ, కృష్ణవేణి, ఆమని, దేవి, వెంకటమ్మ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# డొంక రహదారికి అడ్డు ఏమిటి

## కందకాలు తీయడం తగునా
## బాధిత రైతుల గోడు

కారేపల్లి,అక్టోబర్ 27, (ప్రభాతవార్త) : కొన్ని సంవత్సరాలుగా డొంక రహదారి మార్గంలో వ్యవసాయ పనులు కొనసాగిస్తున్నామని ఇటీవల కొందరు వ్యక్తులు సమస్యలను సృష్టించి రహదారికి అడ్డంగా ముళ్ళ కంప కందకాలు తీయడం ఇబ్బందికరంగా మారిందని ఈ సమస్యకు అధికారులు పరిష్కరిచేలా చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు అధికారులకు విన్న వించుకుంటున్నారు ఈ విషయమై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన క్రమంలో సంబంధిత వారిపై కేసులు నమోదైన పదేపదే రహదారి మార్గానికి అడ్డుగా మారి ఇబ్బందులు కలగజేస్తున్నారని ఈ విషయమై అధికారులు జోక్యం చేసుకొని తమకు న్యాయం చేయాలని వచ్చిమాలే మల్లయ్య వచ్చిపాల అశోకులు కుటుంబ సభ్యులు వేడుకుంటున్న



వైనం ఇది దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన వచ్చిపాల మల్లయ్య, వచ్చిపాల అశోక్ లు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ అలియాతండా గ్రామంలో తమకు వ్యవసాయ భూమి సేద్యం చేసుకుంటున్నామని ఆ భూమికి వెళ్లే రహదారిని నాగేశ్వరరావు, ప్రభాకర్ రావు, చిరంజీవి, వెంకట్, భద్రయ్య, రామయ్యలు కలిసి తమ వ్యవసాయ భూములకు వెళ్లే రహదారి మార్గం పై రెండు కందకాలు తీసి అడ్డుగా కంచవేశారని వాపోయారు. ఈ విషయమై వారం రోజులు క్రితమే కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని, సదర వ్యక్తులపై కేసు సైతం నమోదయిందని అన్నారు. అయినా ఇదేవిధంగా మళ్లీ కందకాలు తీసి కంచవేయడం చేస్తున్నారని తెలిపారు తమకు పక్కపక్క భూములు ఉన్నాయాని అందరిలాగానే తమ పొలాల్లో నుంచి కాలిబాట రహదారి మార్గంగా ఉండేదని ప్రస్తుతం ప్రత్యేకంగా రహదారి ఇవ్వాలని లేకపోతే ప్రధాన రహదారి నుంచి పోలాలకు వెళ్లే దారిని కందకాలతో మూసివేస్తామని చెప్పి ఈ చర్యలు చేపట్టినట్లు బాధితులు భద్రయ్య, అశోక్, పేర్కొన్నారు. సుమారు 80 ఏళ్లకు పైగా తమ తాత ముత్తాతల నుంచి ఈ రహదారి మార్గంలోనే సుమారు రెకరాలకు సంబంధించిన రైతులు రాకపోకలు సాగించే వారిని ప్రస్తుతం ఇలా కందకాలు తవ్వడంతో పంటల పై ప్రభావం పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు జోక్యం చేసుకొని తమ సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు.




## కొనసాగుతున్న కోట మైసమ్మ జాతర



కారేపల్లి, అక్టోబర్ 27, (ప్రభాతవార్త) : కోట మైసమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి శ్రీ కోట మైసమ్మ తల్లి జాతర శుక్రవారం 5వ రోజు కొనసాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. మంగళ, బుధ, గురు వారాల్లో బాగా రద్దీగా ఉన్న ఈ జాతర శుక్ర వారం భక్తులకు కాస్త ప్రశాంత దర్శనాన్ని కలిగించిందని చెప్పోచ్చు. కాగా ఈ సంవత్సరం రికార్డ్ స్థాయిలో వచ్చిన అన్ని వాహనాలు పూజలు యధాతథంగా కొనసాగాయి. కారేపల్లి రూరల్ సిఐ బి. తిరుపతిరెడ్డి, ఎస్సై పుష్పాల రామారావుల ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా శక్తి వంచన లేకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ పర్సా పట్టాభి రామారావు, ఏవో వేణుగోపాలచార్యులు మాట్లాడుతూ ఇంకా రెండు రోజులు పాటు జాతర కొనసాగుతుందని, భక్తులు తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకొని, తల్లి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# దాతల సహకారం కోసం పూజారి కుటుంబం నిరీక్షణ

# ప్రాణాపాయ స్థితిలో పూజారి రామచంద్ర మూర్తి

కారేపల్లి, అక్టోబర్ 27, (ప్రభాతవార్త) : ప్రతినిత్యం దైవ సన్నిధిలో పూజలు న్విహిస్తూ దేవాలయ ఔన్నత్యాన్ని ముందుకు తీసుకుపోతే పురాతన శివాలయాన్ని అన్ని హంగులతో రూపుదిద్దుకునేలా చేయడంతో పాటు ఇటీవలే 60 సంవత్సరాల వార్షికోత్సవాన్ని సైతం ఘనంగా నిర్వహించడంలో ప్రముఖ పాత్ర వహించిన ఆలయ పూజారి గుండు రామచంద్రమూర్తి అనారోగ్యానికి గురై ప్రస్తుతం హైదరాబాదులో ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ దాతల సహకారం కోసం పూజారి కుటుంబం నిరీక్షిస్తున్న తీరుమనకు మంచి జరగాలంటే ఆలయానికి వెళ్లి దేవుడికి దండం పెట్టుకొని, మన కోరికలను తీర్చమని ఆలయంలో ఉండే పూజారి పూజలు చేస్తాడు. అటువంటి పూజారి నేడు అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక సహాయం కోసం దీనంగా ఎదురుచూస్తున్న వైనమిది. కేంద్రమైన కారేపల్లి గ్రామానికి చెందిన పూజారి గుండు రామచంద్రమూర్తి అంటే తెలియని వారు దాదాపుగా ఉండరు. సుమారు 40 సంవత్సరాలుగా పౌరోహిత్యాన్ని నమ్ముకొని



కారేపల్లి రైల్వే స్టేషన్ రోడ్ లోని శివాలయంలో పూజారిగా పనిచేస్తున్నారు. సుమారు గత రెండేళ్ల క్రితం అనారోగ్యానికి గురి కావడంతో గుండెకు శస్త్ర చికిత్స చేశారు. అనంతరం యధావిధిగా ఆలయంలో విధులు నిర్వహించేవారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం తీవ్ర అనారోగ్యానికి గురి కావడంతో హైదరాబాదులోని వైద్యశాలకు తరలించారు. పరీక్షించిన వైద్యులు రామచంద్రమూర్తికి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినట్లుగా నిర్ధారించి చికిత్స చేశారు. ఆర్థిక పరిస్థితి సరిగా లేని రామచంద్రమూర్తి కుటుంబం ఇప్పటికే ఆరు లక్షల 50 వేల రూపాయలు ఖర్చు చేసి వైద్యం అందజేస్తున్నారు. మరొక 15 లక్షల వరకు వైద్య ఖర్చులు అవుతాయని వైద్యులు చెపుతున్నట్లు రామచంద్ర మూర్తి భార్య హైమావతి పేర్కొన్నారు. దాతలు సహాయం చేయాలని కోరుతూ కొంతమంది మానవతా వాదులు సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేయడంతో పలువురు స్పందించారు. వైద్య ఖర్చులకు డబ్బులు అవసరమయ్యే నిమిత్తం దాతల సహాయం కోసం కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నారు. సహాయం చేయవలసిన దాతలు కారేపల్లి స్టేట్ బ్యాంక్ హైదరాబాద్, ఖాతా సంఖ్య 20030960932 (ఎస్బిఐ) ఐఎఫ్ఎస్సి కోడ్ ఎస్ బి ఐ ఎన్ 0020556, ఫోన్ పే, గూగుల్ పే చేయదలచిన వారు 8886887818 ( హైమవతి) నెంబర్ కు చేయగలరని కోరుతున్నారు.

## మదన్‌లాల్ గెలుపునకు బిఆర్ఎస్ ప్రచారం



కారేపల్లి, అక్టోబర్ 27, (ప్రభాతవార్త) : సింగరేణి మండల పరిధితలోని పాటిమిదిగుంపు పంచాయితీలో బీఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ అభ్యర్థి బానోత్ మదన్ లాల్ విజయాన్ని ఆకాంక్షిస్తూ శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ఉన్నం వీరేందర్, హనుమకొండ రమేష్, అడపా పుల్లారావు, స్థానిక సర్పంచ్ బాణోత్ శంకర్, గ్రామశాఖ అధ్యక్షుడు ఈసం రమేష్, బూత్ కమిటీ సభ్యులు భూక్య మల్సూర్, గుగులోత్ భాస్కర్, నాయకులు అమ్మ, ధ్రువ కుమార్, అబ్బాయ్య, ఎడలపల్లి వీరేందర్, సురేష్, లాల్ సింగ్, సయిందు, పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన అదనపు కలెక్టర్

వైరా రూరల్, అక్టోబర్27,(ప్రభాతవార్త): వైరా అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఈవిఎంలను వైరా మధిర రోడ్డులో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో స్ట్రాంగ్



రూమ్‌లను అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ శుక్రవారం పరిశీలించారు. అనంతరం వైరాలో జరుగుతున్న ఏర్పాట్లను, బారికేట్లను బందోబస్త్, సిసి కెమెరాలు, టెలివిజన్, అగ్నిప్రమాద నిరోధక మార్గాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కెవి. శ్రీనివాస్, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ వెంకటేశ్వరరావు, శ్రీకాంత్, మున్సిపాల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఇంటింటా ప్రచారం



వైరా రూరల్, అక్టోబర్27,(ప్రభాతవార్త): నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా నియోజకవర్గవ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల్లో, అదేవిధంగా పలు మండలాల్లోని పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి నిరంతరం తీసుకెళ్లాలని, కారు గుర్తుపై ఓటు వేసి వైరా నియోజకవర్గ అభ్యర్థి బానోతు మదన్‌లాల్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా కెసిఆర్ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రజలకు క్షేత్రస్థాయిలో వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల నుండి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలి

కామేపల్లి, అక్టోబర్ 27 (ప్రభాతవార్త): రాబోయే తెలంగాణ శాసనసభ ఎన్నికల విధుల నుండి దీర్ఘకాలిక వ్యాధి సమస్యలతో బాధపడుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయులను



మినహాయించాలని పిఆర్టియు మండల అధ్యక్షుడు గుడిపూడి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పి. రాములు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారుప్రసంగిస్తూ ఎన్నికల విధులలో పాల్గొనే ఉపాధ్యాయులలో కొంతమంది గుండె సమస్యలతో, క్యాన్సర్ సమస్యలతో, గర్భిణీ స్త్రీలు, చంటి పిల్లల తల్లులు, వికలాంగులు ఎన్నికల విధులు నిర్వహించుటలో ఇబ్బందులు కు గురి అవుతుంటారని కావున అటువంటి వారిని ఎన్నికల విధుల నిర్వహణ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో మండల గౌరవ అధ్యక్షుడు జే. జైబా, ఎస్. వెంకటేశ్వర్లు, ఎస్. నాగిరెడ్డి, ఎం. మురళీధర్ రెడ్డి, టీ. వెంకన్న, కెవి రమణ, బి. కోటేశ్వరరావు, ఎల్. బాలాజీ, జయ, గంగ మాలిక, సునీత తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అభివృద్ధి సంక్షేమాల గురించి ప్రతి వ్యక్తికి తెలియజేయాలి

**- బీఆర్ఎస్ యూత్, సోషల్ మీడియా సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు**



పెనుబల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త

బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రతి పంచాయితీ నుంచి ప్రతి ఒక్కరు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా పాల్గొని మన రాష్ట్ర అభివృద్ధి పనులు గురించి, సంక్షేమాల గురించి ప్రతి ఒక్కరు ప్రతి వ్యక్తి అర్ధమయ్యే రీతిలో తెలియజేసి కారు గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి సత్తుపల్లి నియోజకవర్గంలో సండ్ర వెంకట వీరయ్యను గెలిపించాలని జిల్లా బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణ చైతన్య, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ వినుకొండ వెంకటేశ్వరరావులు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం పెనుబల్లి మండలంలో నిర్వహించిన యూత్, సోషల్ మీడియా సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు తమ వంతుగా ఈ 30 రోజులు మన బీఆర్ఎస్ పార్టీ తరఫున మన సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రతి దాని గురించి వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్ట్రాగ్రామ్, ట్విట్టర్‌లలో పోస్ట్ చేయాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ గురించి కానీ, సండ్ర వెంకట వీరయ్య గురించి కానీ ఎవరైనా తప్పుగా మాట్లాడితే సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో పెనుబల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు మందడపు అశోక్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రసాద్, పెనుబల్లి మండల సోషల్ మీడియా ఇంఛార్జి మరకాల చంటి, వంగా గిరిజాపతి, కోమటి ప్రసాద్, బర్మావత్ మంగు, సీనియర్ నాయకులు, సోషల్ మీడియా వారియర్స్, యూత్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి

పెగడపల్లి - ప్రభాతవార్త :

ఆరుసార్లు ఆశీర్వదించి అసెంబ్లీకి పంపినందుకు ధర్మపురి నియోజకవర్గాన్ని మంత్రిగా అన్నివిధాలా అభివృద్ధి చేశానని, మరోసారి ఆశీర్వదిస్తే అంతకుమించిన అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని, రాబోయే శాసన సభ ఎన్నికలలో బిఆర్ఎస్‌ను మంచి మెజార్టీ అందించి తనను ఆశీర్వదించాలని మంత్రి, ధర్మపురి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండలంలోని ఆరవెల్లి, దోమలకుంట, సుద్దపల్లి గ్రామాలలో ప్రజా ఆశీర్వాద యాత్ర, ఎన్నికల ప్రచారం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. మహిళలు ఆయనకు నుదిట తిలకం దిద్ది ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటా తిరుగుతూ బిఆర్ఎస్‌కు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. తన పదవి కాలంలో 14 ఎళ్ల నుంచి చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ఆయన ప్రజలకు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, మురికి కాలువలు, సంఘ భవనాలు, వైకుంఠధామాలు నిర్మించామని, పల్లె పకృతి వనాలు అందుబాటులోకి తెచ్చమన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రంలో కూడ ఆమలు కావటం లేదని తెలిపారు. ఎన్నికలు వచ్చాయాంటే కొందరు నాయకులు ప్రజాక్షేత్రంలోకి వచ్చి హడావుడి చేస్తారని ప్రజలు వారిని నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న. జడ్పీటీసీ కాసుగంటి రాజేంధర్ రావు, ఎంపీపీ గోలి శోభ సురేంధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, నంచర్ల వ్యవసాయ సహాకార సంఘం అధ్యక్షులు మంత్రి వేణుగోపాల్, రైతుబంధు



సమితి మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేంధర్ రెడ్డి, నాయకులు ఉప్పులంచ లక్ష్మణ్, బాలసాని నిహారిక శ్రీనివాస్, నేరేళ్ల హారిక గంగాధర్, తిర్మని నర్సింహారెడ్డి, గాలిపెల్లి సత్తయ్య, ఇరుగురాల ఆనంద్, కోరుకంటి రాజేశ్వర్ రావు, ఇనుగండ్ల కరుణాకర్ రెడ్డి, సాయిని రవి, అన్నెమల్ల కాంతయ్య, సుంకరి మమత రవి, తోడేటి లోకేష్ యాదవ్, నామ సురేంధర్ రావు, పూల్లూరి సత్యనారయణ, మాదారాపు కర్ణాకర్ రావు, తాటిపాముల రాజు, గండ్ర ప్రవీణ్ రావు, సంజీవ రెడ్డి, జానీ పాష, సంజీవ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెల్మ సత్యనారయణ రెడ్డి, రహీం, పలుమారు విజయ్ యాదవ్, తడగొండ సాగర్, షేక్ షకీల్, సోల్లేటి సంతోష్, నాగుల రాజశేఖర్ గౌడ్, జేరిపోతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల త్యాగాలు మరువలేనివి

**- ఘనంగా రక్తదానం శిబిరం - జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పోలీసుల త్యాగాలు మరువలేనివని జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పేర్కొన్నారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో ఫ్లాగ్ డే సందర్భంగా శుక్రవారం స్థానిక విరూపాక్షి ఫంక్షన్ హాల్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ హాజరై పోలీస్ అధికారులు,రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.పోలీస్ అమరవీరులను స్మరిస్తూ మౌనం పాటించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో కర్తవ్యమే లక్ష్యంగా ప్రాణత్యాగం చేసి అమరులైన పోలీసులను ఈ సమాజం ఎప్పటికీ మరువదని,వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ప్రజల ధన,మాన,ప్రాణాలను కాపాడుతూ సంఘ విద్రోహ శక్తుల చేతుల్లో బలైన అమరులైన పోలీస్ వీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి ప్రతి ఒక్కరు రక్తదానం చేసే విధంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డిఎస్పీలు,సిఐలు,ఎస్సైలు,సిబ్బంది వారి వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు రక్తదానం చేసే విధంగా అవగాహన కల్పించడం జరిగిందని



వివరించారు.జగిత్యాల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీతో పాటుగా కరీంనగర్ జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ సిబ్బంది,స్థానిక బ్లడ్ బ్యాంక్ వైద్యులు,సిబ్బంది సహకారం పట్ల జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ కృతజ్ఞతలు తెలిపారు.రెగ్యులర్ పోలిసింగ్‌తో పాటు ప్రాణపాయ స్థితిలో ఉన్నవారిని ఆదుకునేందుకు ఎంతోమంది వ్యాధిగ్రస్తులకు రక్తం చాలా అవసరం వారికి సహాయం కోసం అమరవీరుల స్మరకర్థం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో సుమారు 300 మంది పోలీస్ అధికారులు,సిబ్బంది,బిఎస్ఎఫ్ సిబ్బంది,జిల్లాలోని యువకులు,పాల్గొని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న 60 సంవత్సరాల ఎఎస్సై చంద్రశేఖర్ రక్తదానం చేసినందుకు మరి అదేవిధంగా ఎక్కువసార్లు రక్తదానం చేసిన యువకులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు.




## బీఆర్ఎస్ బీమా చెక్కు అందజేత



కల్లూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త

కల్లూరు మండలం అంబేద్కర్ నగర్‌కి చెందిన బీరవల్లి వెంకటమ్మ ఇటీవల ఏన్కూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో మృతురాలికి టీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండటంతో కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కట్టినందుకు గాను బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ రూ. 2 లక్షల చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వెంకటమ్మ భర్త రామకోటి కుటుంబ సభ్యులు శ్రీనివాసరావులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, ఎంపిపి బీరవల్లి రఘు, లక్కినేని రఘు, పెడకంటి రామకృష్ణ, కాటమనేని వెంకటేశ్వర్లు, సయ్యద్ అలీ, ఇస్మాయిల్, కమ్లి, కొరకొప్పు ప్రసాద్, రాచమళ్ళ నాగేశ్వరరావు, గుర్రం శ్రీనివాసరావు, బొప్పన రామారావు, ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు పసుమర్తి రాంబాబు, బొల్లం కృష్ణ, కట్టా ఆర్లప్ప, మేకల కృష్ణ, శంకర్‌రావు, అజ్మీర జమలయ్య, ఖమ్మంపాటి పుల్లారావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా మండల అధ్యక్షులు సీహెచ్. కిరణ్‌కుమార్, సోషల్ మీడియా ప్రతినిధులు ఏనుగుల అంజి, ఇర్ఫాన్, ఖమ్మంపాటి అప్పారావు, ఖమ్మంపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లకు ఓట్ల పండుగ

కల్లూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త

శాసనసభ ఎన్నికలు నవంబర్ 30న జరిగేందుకు అన్ని ఏర్పాట్లు అధికారులు పూర్తి చేస్తున్నారు. ఎన్నికల అధికారులు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, మౌలిక వసతులను అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సాంబశివుడు, పోలింగ్ నోడల్ అధికారి రవికుమార్‌లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులతో పాటు చేర్పులు, మార్పులు జరిగినట్లు పేర్కొన్నారు. కోడ్ అమలుకు కసరత్తులు పూర్తి చేశారు. సమస్యాత్మక 10 గ్రామాల పైన ప్రత్యేకంగా నిఘా, రౌడి షీటర్ల పట్ల బైండోవర్ కేసులు, బెల్టు షాపుల నిర్వహణదారులపై బైండోవర్లతో పాటు వివాదాస్పదంగా గొడవలు జరిగే ప్రాంతాలలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు ఎస్సై రఘు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రత్యేకమైన సౌకర్యాలు ఏర్పాట్లలో ఉన్నట్లు ఎస్సై, అసిస్టెంట్, రిటర్నింగ్ అధికారి, నోడల్ అధికారులు తెలిపారు. కోడ్ ఉల్లం ఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు సూచిస్తున్నారు. మోగిన ఎన్నికల నగారాతో ఓటర్లు ఇప్పటికే ఎవరికి ఇష్టమైన పార్టీ వారితో ఇంటింటి ప్రచారం నాయకులు, కార్యకర్తలతో చేస్తున్నారు. నవంబర్ 30వ తేదీ వరకు ఓటర్లకు రోజువారీ పండుగుల నిర్వహించు కుంటు న్నారు. ఎన్నికల తేది ఇంకా 35 రోజులు మాత్రమే ఉండటంతో ప్రకటిం చిన అభ్యర్థులు ముమ్మరం చేగా ప్రకటించని అభ్యర్థులు కూడా ముమ్మ రంగా ప్రచారం చేస్తున్నారు. మరో రెండు జాతీయ పార్టీలలో అభ్యర్థులు ప్రకటించనందున కార్యకర్తలు, నాయకులు అభ్యర్థుల టెన్షన్లో ఉన్నారు.

## తల్లాడలో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

తల్లాడ, అక్టోబర్ 27, ప్రభాతవార్త

సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ తల్లాడలో శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. సండ్రకు ఓటు వేసి అత్యధిక మెజార్టితో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లాడలో నగదు సీజ్

తల్లాడ, అక్టోబర్ 27, ప్రభాతవార్త

స్థానిక పోలీస్ చెక్ పోస్టు వద్ద ఇద్దరు వ్యక్తుల నుంచి లక్షా ఎనభై ఐదు వేల రూపాయలు పోలీస్‌లు స్వాధీనం చేసుకున్నారు. తల్లాడలో పోలీస్ చెక్‌పోస్టు వద్ద ఆంధ్రాకు చెందిన ఓ వ్యక్తి నుండి లక్షా ఇరవై వేలు, మరో వ్యక్తి నుండి రూ. 65 వేలు పోలీస్‌లు స్వాధీనం చేసుకున్నారు. వారి వద్ద నగదుకు సంబంధించి ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో సీజ్ చేసినట్లు పోలీస్‌లు తెలిపారు.

# ఉద్యమకారుల ఐక్యవేదిక సభను జయప్రదం చేయండి

చింతలపాలెం అక్టోబర్ 27 ప్రభాతవార్త

ఈనెల 29న హుజూర్‌నగర్‌లో జరిగే తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఐక్యవేదిక సభను జయప్రదం చేయాలని మలిదశ ఉద్యమకారులు నగేష్ రాథోడ్‌అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఐక్యవేదిక సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఉద్యమం కోసం పాటుపడిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులు, సానుభూతిపరులు, కళాకారులు, ఉద్యమాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన సోషల్ మీడియా వారధులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ఈ కార్యక్రమానికి హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఉద్యమకారుల భవిష్యత్ కార్యాచరణ, ఎన్నికల్లో పోషించవలసిన పాత్ర, ఉద్యమకారుల సంక్షేమంకోసం హామీలు తదితర విషయాలపై చర్చించడం కోసం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ఈ ఐక్యవేదిక సభను తెలంగాణ మలిదశ ఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు వేములూరి రంగాచారి, అడ్వకేట్ నగేష్ రాథోడ్, దొడ్డ నర్సింహారావు, చిలకరాజు అజయ్, ఉసిరికాయల వెంకటేశ్వర్లు, షేక్ గులాం హుసేన్, శ్రీకాంత్, నాయకులు అమరబోయిన శ్రీనివాస్, షేక్ మతీన్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి: రాములుగౌడ్

తుంగతుర్తి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:

మండలంలోని గానుగుబండ గ్రామంలో ఎన్నికల్లో భాగంగా జిల్లా నాయకులు గుండగాని రాములు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి గడప గడపకు తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ప్రజలకు ఏ విధంగా చేరుతున్నవి అని తెలుసుకొని బిఆర్ఎస్ పార్టీ మెనిఫెస్టో గురించి క్షుణ్ణంగా వివరించడం జరిగింది. 29నాడు తిరుమలగిరిలో భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. తుంగతుర్తి నియోజకవర్గంలో నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలపై కృషి చేస్తూ గడప గడపకు అభివృద్ధి సంక్షేమ పథకాలు చేసిన పనులు తెలియజేస్తూ మూడవ సారి కారు గుర్తుకు ఓటు వేసి కిషోర్ అన్నను మూడవ సారి అత్యధిక మెజార్టీతో గెలిపించి మన గ్రామాలు అభివృద్ధికై కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పోలపాక పరమేష్, మాజీ ఎంపిటిసి దుర్గయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు గుండగాని శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు కంచర్ల కుశలవ రెడ్డి, యూత్ అధ్యక్షుడు పంజాల ప్రవీణ్, వీరన్న, పంజాల యాదగిరి, గుండగాని సురేష్, పోలెపాక సోమయ్య, మల్లేష్, రమేష్, వార్డుమెంబర్లుసూర్యప్రకాష్,కట్లచంద్రయ్య పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు బిఆర్ఎస్ ప్రభుత్వం కొండంత అండ

తుంగతుర్తి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని పేద భవన కార్మికుల కుటుంబాలకు ఎమ్మెల్యే కిషోర్ చేసిన సహకారం కొండంత అండ అని బిఆర్ఎస్‌కెవి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గౌడిచర్ల సత్యనారాయణగౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో 3000పైచిలుకు ఉచితంగా ప్రమాదబీమా సౌకర్యాన్ని కల్పించిన ఘనత ఎమెమ్మెల్యేకు దక్కిందన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు సంబందిత వ్యక్తులను దవాఖానాలు చేర్పించి కష్టసుఖాలను తెలుసుకుంటున్నది మన ఎమ్మెల్యేనని అన్నారు. బండరామారం గ్రామానికి చెందిన లక్ష్మి భర్త అనారోగ్యంతో మృతి చెందగా ఒక లక్ష30వేల ఆర్థిక సాయం తెలంగాణ ప్రభుత్వం నుండి పొందినట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే కిషోర్‌ను అత్యధిక మెజార్టీతో గెలుపొందుటకు భవన కార్మికులంతా ఐకమత్యంతో పనిచేయాలని కోరారు. ఈ నెల 29న ముఖ్యమంత్రి కెసిఆర్ తిరుమలగిరిలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బొంకురి శ్రీను, పోలేపాక రాజేష్, వెంకన్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నియంతృత్వ బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాలి

నాగారం 27 ప్రభాతవార్త

నియంతృత్వ పాలన కొనసాగిస్తున్న బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని తెలంగాణ రాష్ట్రప్రజాస్వామిక వేదిక కన్వీనర్ ఆకునూరి మురళి అన్నారు. శుక్రవారం నాగారం మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బస్సు యాత్రలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పేపర్ లీకేజీ చేసి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధిక ధరలు పెంచుతూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని రానున్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు ఓటు రూపంలో ఓడించి తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు వినాయకరెడ్డి, లక్ష్మినారాయణ, గోవర్ధన్, న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలపతిరావు, నాయకులు డేవిడ్‌కుమార్, నాగయ్య, సైదులు, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు పోలేబోయిన కిరణ్‌కుమార్ తదితరులు

## జన గర్జన సభకు బయలుదేరిన బిజెపి నాయకులు

నాగారం 27 ప్రభాతవార్త

సూర్యాపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం తలపెట్టిన బిజెపి జన గర్జన సభకు నాగారం మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు దేశగాని నర్సయ్య మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో స్థానికులకే పట్టం కట్టాలని స్థానికేతరులను తరిమికొట్టాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీలు ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తున్నాయని అన్నారు. సభకు తరలివెళ్లిన వారిలో శాగంటి వీరభద్రయ్య, సత్తయ్య, ఏలెందర్, శోభ, ఉప్పలయ్య, సోమశేఖర్, దశరథ, గోపి, శేఖర్, లింగయ్య, సతీష్ తదితరులు ఉన్నారు.

## ఈవిఎంలు, పెయిడ్ న్యూస్‌పై మీడియా ప్రతినిధులకు అవగాహన

హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 27 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నియోజకవర్గంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఓటు వేసే ఈవిఎంలపై అలాగే పెయిడ్ ఆర్టికల్స్ ప్రచురుణ, ప్రచారాలపై శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్‌ఆర్డీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారి జగదీశ్వర్‌రెడ్డి, స్టేట్ లెవల్ మాస్టర్ ట్రైనర్ రమేష్‌లు మాట్లాడుతూ ఎంసిఎంసి, ఎన్నికల్లో రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రకటనలు, పెయిడ్ ఆర్టికల్స్ అనేవి ఎన్నికల సంఘం నియమావళికి లోబడి ఉండాలన్నారు. ఏ రాజకీయ పార్టీ లేదా, ప్రతినిధికి సంబంధించిన పెయిడ్ ఆర్టికల్ రాసేటపుడు ముందస్తు అనుమతి తప్పనిసరి అన్నారు. సోషల్ మీడియా ప్రతినిధులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు, పోస్టులు పెడితే కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిన తర్వాత ఎవరైనా నిబంధనలకు లోబడి భావ ప్రకటన స్వేచ్ఛను ఉపయోగించుకోవలసి ఉంటుందని సూచించారు. ఈ సమావేశంలో డిటి కమలాకర్, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే శానంపూడి

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 27 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధిలో ముందుంచేందుకు లక్ష్యంగా కృషి చేస్తానని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మేళ్లచెరువు ముస్లిం బజార్, చెరువుకట్ట బజార్‌లకు చెందిన 150 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు ఆ పార్టీకి రాజీనామా చేసి రషీద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సైదిరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నానని, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి తనకు ఓటు వేయాలని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలలో ఈద్గా, కబరస్తాన్, షాదీఖానా, రహదారుల నిర్మాణం, ప్రభుత్వ కార్యాలయాల నూతన భవనాలు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నికైన దగ్గర నుండి అమలు చేసినట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో లాలు, ఆటోజాని, మదార్‌సాబ్, బషీర్, బాబు, రఫీ, ఫిరోజ్‌ఖాన్, రియాజ్, యూసుఫ్‌బీ, ఫర్జానా, సుభానీ, సాబెరా, జరీనా, రియానా తదితరులున్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి అక్టోబర్ 27 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు.




## ఘనంగా మండ్రాజుపల్లిలో నాభిశిల ప్రతిష్టాపన మహోత్సవం



నేలకొండపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:

మండ్రాజుపల్లి గ్రామం నందు శుక్రవారం నూతనంగా నాభిశిల (బొడ్రాయి) ప్రతిష్టాపన మహోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. దాదాపు 20 మంది వేద పండితుల మంత్రోశ్చాటనల మధ్య వేలాది మంది భక్తుల సమక్షంలో నాభిశిలను ప్రతిష్టించారు. అనంతరం, దాదాపు



5వేల మంది భక్తులకు అన్నదానం చేసారు. ఈ నాభిశిల ప్రతిష్టాపన మహోత్సవంను పురస్కరించుకుని గ్రామస్తుల బంధుమిత్రులు, పరిసర ప్రాంత ప్రజలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రేస్ నాయకులు పొంగులేటి ప్రసాదరెడ్డి, మండ్రాజుపల్లి గ్రామ సర్పంచ్ నెల్లూరి అనురాధ, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, గ్రామ పెద్దలు తాటికొండ కన్నయ్య, చిన్నకన్నయ్య, నెల్లూరి వెంకటేశ్వర్లు, నెల్లూరి భాస్కరరావు, నెల్లూరి అప్పారావు, కొమరగిరి హనుమంతరావు, వజ్జ శ్రీనివాసరావు, తన్నీరు పెద్దబాబు, దండ రాధాకృష్ణ, పెద్దిరాజు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

-జిల్లా కాంగ్రేస్ నాయకుడు ప్రసాదరెడ్డి అభ్యర్దన



నేలకొండపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:

పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రేస్ అభ్యర్ధిగా పోటీ చేస్తున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి (శీనన్న)ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా కాంగ్రేస్ నాయకుడు పొంగులేటి ప్రసాదరెడ్డి ఓటర్‌లను అభ్యర్ధించారు. శుక్రవారం చెన్నారం గ్రామం నందు ఆయన గడప గడపకు కాంగ్రేస్ ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రేస్ ఆరు గ్యారెంటీ పథకాలను ఆయన వివరిస్తూ ప్రచారం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రేస్ నాయకుడు పొంగులేటి ప్రసాదరెడ్డికి కాంగ్రేస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో చెన్నారం గ్రామ సర్పంచ్ మస్తాన్, కాంగ్రేస్ నాయకులు మంకెన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 27 – ప్రభాతవార్త:**

రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. శుక్రవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో పౌర సరఫరాల శాఖ, సంస్థ ఆధ్వర్యంలో వానాకాలం ధాన్యం కొనుగోలు ప్రక్రియపై డీఆర్డీవో, సహకార శాఖ, జీసీసీ, మార్కెటింగ్, వ్యవసాయ, తూనికలు కొలతలు, రైస్ మిల్లర్లు, రవాణా అసోసియేషన్ సభ్యులతో వానాకాలం ధాన్యం కొనుగోలుపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందనే అంచనాతో 159 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అవసరాన్ని బట్టి అదనపు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆరుగాలం శ్రమించి రైతన్న పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పనకు ఏ , బి గ్రేడ్ రకాలుగా విభజించి మద్దతు ధర ప్రకటించినట్లు చెప్పారు. ఏ గ్రేడ్ ధాన్యం రూ.2203, బీ గ్రేడ్ రకం రూ.2183 మద్దతు ధర నిర్ణయించినట్లు




చెప్పారు. రైతులు మద్దతు ధర పొందేందుకు ధాన్యాన్ని బాగా ఆరబెట్టి చెత్తా, తాలు పొల్లు, పొట్టు మట్టి లేకుండా శుభ్రపర్చి విక్రయ కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రద్దీ నియంత్రణకు వ్యవసాయ అధికారులు క్రాప్ బుకింగ్ చేసిన ప్రకారం రైతులకు టోకెన్లు జారీ చేయాలని అన్నారు. రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఏ రోజుకారోజు ఆన్‌లైన్ చేసి రైస్ మిల్లులకు తరలించాలని దిగుమతిలో జాపనయం జరగకుండా రైస్ మిల్లర్లు తగు చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలియన్లు, మాయిశ్చర్స్ సిద్ధంగా ఉంచాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డీఆర్డీవో మధుసూధన్ రాజు, పౌర



సరఫరాల సంస్థ మేనేజర్ త్రినాథ్, పౌర సరఫరాల అధికారి రుక్మిణి, డీసీవో వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి అభిమన్యుడు, ఉద్యాన అధికారి జినుగు మరియన్న, జీసీసీ మేనేజర్ విజయ్‌కుమార్, తూనికలు కొలతల అధికారి మనోహర్, మార్కెటింగ్ అధికారి ఆలీం, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నుంచి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు భద్రాద్రిలో వైభవోపేతంగా శబరిస్మృతియాత్ర

**-చంద్రగ్రహణం కారణంగా మధ్యాహ్నం 3.30 గంటల వరకే దర్శనాలు**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శనివారం పురస్కరించుకుని గిరిజనులతో శబరిస్మృతియాత్ర వైభవోపేతంగా జరగనుందని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. అర్చకస్వాములు శనివారం ఉదయం 4 గంటలకు దేవస్థాన తలుపులు తెరిచి సుప్రభాత అనంతరం 4.30 నుండి 6 గంటల వరకు ఆరాధన నివేదన జరుగుతుందని అన్నారు. ఉదయం 7 గంటలకు చిత్రకూట మండపం వద్ద శ్రీవాల్మీకిమూర్తి వద్ద నుండి శబరి స్మృతి శబరి, శ్రీరామ పూజానంతరం స్మృతి యాత్ర ప్రారంభించనున్నట్లు తెలిపారు. 8.30 చిత్రకూట మండపంలో సహస్ర నామార్చన అనంతరం గిరిజన భక్తులతో కలిసి స్వామి వారి నిత్యకళ్యాణోత్సవం జరుగునని వెల్లడించారు. , అదేవిధంగా పాక్షిక చంద్రగ్రహణం కారణంగా సాయంత్రం 5 గంటల లోపుగా సాయంకాల ఆరాధన, దర్బారు సేవ, చుట్టుసేవ, నివేదన జరిపి అన్ని ముగించుకుని ఆలయం తలుపులు మూయడం జరుగుతుందని అన్నారు. కావున మధ్యాహ్నం 3 గంటల 3.30 గంటల వరకు మాత్రమే భక్తులకు దర్శనం ఉంటుందని తెలియజేశారు. తిరిగి ఆదివారం ఆదివారం ఉదయం 3 గటలకు ఆలయం తెరిచి సుప్రభాతం, శుద్ధి సంప్రోక్షణం, తిరువారాధన, నివేదన జరుగునని, తిరు మండపములు, అభిషేకములు, నివేదన ఏకాంతంగా జరుగునని తెలిపారు. ఉదయం 7 గంటల నుండి భక్తులకు దర్శనం, పూజలకు ప్రవేశం పునఃరుద్ధరించనున్నట్లు తెలియజేశారు. కావున భక్తులు గమనించాల్సిందిగా కోరారు.



## గిరిజనులు వద్ద నుండి ముష్టిగింజలను సేకరించాలి

**-జిసిసి జనరల్ మేనేజర్ వి.సీతారాం నాయక్**

**భద్రాచలం ప్రభాతవార్త:**

శుక్రవారం ఐటీడీఏ సమావేశం హాలులో గిరిజన సహకార సంస్థ ఉమ్మడి ఖమ్మం జిల్లాల ఐదు సొసైటీల సిబ్బందితో జిసిసి జనరల్ మేనేజర్ వి.సీతారాం నాయక్ సమీక్ష నిర్వహించారు. భద్రాచలం డివిజన్ నందు అపారమైన ముష్టి గింజల దిగుబడి ఉన్నదని, నవంబర్ నెలలో మొదలవుతున్నదని, ఇతర అటవీ ఫలసాయముల దిగుబడి గురించి ప్రత్యేక ప్రణాళిక తయారు చేసి ముష్టి గింజలను మధ్య దళారుల నుండి కాపాడి జిసిసి కొనుగోలు చేసేందుకు, గిరిజనులకు గిట్టుబాటు ధరకు చెల్లించేందుకు సిబ్బందికి సూచనలు చేసారు. ఈ సమావేశంలో భద్రాచలం జిసిసి డివిజనల్ మేనేజర్ విజయ్ కుమార్, పి.సత్యనారాయణ, ఫైనాన్స్ జిసిసి హైదరాబాద్ బి.దీపాలాల్ అకౌంటెంట్ భద్రాచలం, తెలంగాణ జిసిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, 5 సొసైటీల సిబ్బంది సేల్స్ మేలు, చిన్న తరహా అటవీ ఉత్పతుల కొనుగోలు దార్ల సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఐటీడీఏ ప్రాజెక్ అధికారి ప్రతీక్ జైన్‌ని ఛాంబర్‌లో జిసిసి జనరల్ మేనేజర్ సీతారం నాయక్ కలసి అటవీ ఉత్పత్తుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, జిసిసి స్పెషల్ ఆఫీసర్ ఉదయ్ భాస్కర్ పాల్గొన్నారు.



# టెన్త్, ఇంటర్ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి



**-ఆర్‌సీఓ డేవిడ్ రాజ్**

**భద్రాచలం ప్రభాతవార్త:**

గిరిజన గురుకులాల్లో టెన్త్, ఇంటర్ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారి ఉత్తీర్ణత శాతం మరింత మెరుగయ్యేలా చర్యలు తీసుకోవటమే కాకుండా, అత్యున్నత మార్కులు సాధించేలా టీచర్స్, లెక్చరర్స్ దృష్టి సారించాలని భద్రాచలం ఐటీడీఏ ఏపీఓ జనరల్, ఇన్చార్జి ఆర్‌సీఓ డేవిడ్ రాజ్ సూచించారు. భద్రాచలం గిరిజన గురుకులంను ఆయన శుక్రవారం సందర్శించి ప్రిన్సిపాల్, టీచర్స్, లెక్చరర్స్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దసరా సెలవులకు ఇంటికి వెళ్లిన పిల్లలను తొందరగా పాఠశాలకు, కళాశాలకు వచ్చే విధంగా సంబంధిత హౌస్ టీచర్స్ కృషి చేయాలని కోరారు. సకాలంలో సిలబస్ పూర్తి చేసి, మార్చిలో జరగనున్న టెన్త్, ఇంటర్ పరీక్షలకు ఇప్పటి నుంచే పిల్లలను సిద్ధం చేయాలని ప్రిన్సిపాల్‌కు, సంబంధింత టీచర్స్, లెక్చరర్స్‌కు తెలియజేశారు. అటెండెన్స్ ఎప్పుడు 100 శాతం ఉండాలని తెలిపారు. చదవని పిల్లల పట్ల, బాగా చదివే పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి, వారి విద్యా ప్రమాణాలు మరింత పెంపొందించేందుకు కృషి చేయాలని కోరారు. పోటీ పరీక్షలకు కూడా పిల్లలను సన్నద్ధం చేయాలని, ప్రణాళిక బద్ధంగా బోధించాలని పేర్కొన్నారు. తమ తమ విధులు పట్ల ఎవ్వరు నిర్లక్ష్యం వహించడానికి వీల్లేదని సూచించారు. వివిధ రికార్డులను ఆయన పరిశీలించారు. దసరా సెలవులు అనంతరం పాఠశాలలకు తమ పిల్లల్ని తీసుకొస్తున్న పేరెంట్స్‌తో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.దేవ దాసు, లెక్చరర్స్, టీచర్స్, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కింటాకు రూ.18,500 మద్దతు ధర ఇవ్వాలి

**-ఏఐపికెఎస్ డిమాండ్**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

పత్తి క్వింటాలుకు రూ.18,500 మద్దతు ధర నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, సీసీఐ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, ఖరీదైన పంటకు కాటా వేసే సమయంలో ధర తగ్గించడాన్ని నిరోధించాలని, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపీకేఎస్) ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మలీదు నాగేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఖమ్మం జిల్లా ప్రగతిశీల రైతు సంఘం ప్రతినిధి బృందంతో మలీదు నాగేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వర్లుతో పాటు ఖమ్మం జిల్లా నాయకులు పాశం అప్పారావు, కేళోత్ లక్ష్మత్, చిలకల నరసింహారావు, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మలీదు నాగేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గత సంవత్సరం తొమ్మిది వేల నుండి 12 వేల వరకు ఉన్న పత్తి ధర 6వేలకు పడిపోవడంతో పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఏర్పడిందని, 1 క్వింటా పత్తి ఉత్పత్తికి రూ.11వేలు ఖర్చు అవుతుందని, రూ.18,500 మద్దతు ధర ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్నాఇ కోరిన ప్పటికి, దానిని పరిగణంలోకి తీసుకోకుండా అసమగ్ర లెక్కలతో రూ.7020 నిర్ణయించడం ఏ మాత్రం సరిపోదని వారు అన్నారు. రాష ప్రభుత్వమైనా బోనస్ ప్రకటించలేదని వారు విమర్శించారు. రైతు సమస్యల అజెండాని ఎన్నికల ఎజెండాగా ప్రచారం నిర్వహిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణలో రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నాయని వారు అన్నారు. ఇప్పటికైనా రైతాంగ పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి ప్రభుత్వం కొనుగోలు చేయాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున రైతులతో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.